విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 23 మే 2025 8 పేజీలు

అభివృద్ధి పనులకు
రూ.30 కోట్లు

అధికారులు తప్పనిసరిగా సమావేశాలకు హాజరవ్వాలి
కలెక్టర్లకు జెడ్పీచైర్‌పర్సన్ ఉప్పాల హారిక ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన ప్రతి ప్రభుత్వ శాఖ అధికారి తప్పక సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేలా చూడాలని, జిల్లాలో జరిగే అధికారిక కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ప్రజాప్రతినిదులు ఎంపిపీలు, జడ్పీటీసీలను తప్పనిసరిగా పిలవాలని కృష్ణా ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లను జెడ్పీచైర్‌పర్సన్ ఉప్పాల హారిక ఆదేశించారు. మచిలీపత్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో గురువారం చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కోసం జడ్పీ నిదుల నుండి రూ.30 కోట్లను కేటాయిస్తున్నామని, ఆ నిధులను ఎంపీపీలు, జడ్పీటీసీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిదులకు సమాచారం అందించడం, గౌరవించడం లేదని, దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీలు గౌరవ వేతనం చెల్లింపులకు ప్రభుత్వానికి రెండుసార్లు బిల్లులు పంపినా చెల్లింపు కాలేదని, స్థానిక సంస్థలకు విలువిచ్చి చెల్లించాలని జెడ్పీ ఛైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా పెహల్గాం ఉగ్రదాడిలో మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ సభ్యులందరూ మౌనం పాటించారు. అనంతరం ఘంటసాల మండలం జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ మాట్లాడుతూ శ్రీకాకుళంలో చెరువుమట్టిని అక్రమంగా తవ్వి 200 టిప్పర్లతో

మిగతా 2 లో ...

అంకితభావంతో పనిచేసే
బొప్పన విజయ్‌కుమార్

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి : ఉన్నత విలువలతో కూడిన పోలీస్ అధికారిగా, ఉద్యోగ ధర్మాన్ని అంకితభావంతో విజయవంతంగా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని ముగించారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు కొనియాడారు. గురువారం మంగళగిరి పట్టణంలోని వారి నివాసం వద్ద జరిగిన సంస్మరణ సభకు ముప్పాళ్ల హాజరై బొప్పన విజయ్‌కుమార్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ బొప్పన విజయ్‌కుమార్ పోలీస్ అధికారిగా ఉద్యోగ ధర్మాన్ని అంకితభావంతో విజయవంతంగా పూర్తి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని కొనియాడారు. ఆయన ఉద్యోగంలో చేరకముందు నుంచి కళారంగం పట్ల అంకితభావంతో ఉండేవారని అన్నారు. ఆయన ఎస్ఐ, సీఐ, డీఎస్పీగా ఉన్నా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు, గని ఇతర ప్రముఖుల అందరితో ఎంతో సమన్వయంతో ప్రేమానురాగాలతో ఉంటూ సాంస్కృతిక ఉద్యమం ఎక్కడ జరిగినా కూడా ప్రధాన పాత్ర పోషించేవారని చెప్పారు. ఉద్యోగ విరమణ తర్వాత హాయ్‌ల్యాండ్‌లో సెక్యూరిటీ అధికారిగా ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించారని అన్నారు. అమరావతి రాజధాని ఉద్యమం ప్రారంభమైన తరువాత సీపీఐతో పాటు

మిగతా 2 లో ...

నరేంద్ర మోదీ అధికారం చేపట్టాక
తిరోగమనంలో దేశం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-మంగళగిరి: కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తరువాత దేశం అధోగతి పాలవుతూ తిరోగమనంలో పయనిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, గుంటూరు జిల్లా కార్యదర్శి

మిగతా 2 లో ...

నేడు తిరువూరులో
సీపీఐ రెండవ మహాసభ
ముఖ్యఅతిథిగా కె.రామకృష్ణ

విశాలాంధ్ర-తిరువూరు: వంద వసంతాల పోరాట చరిత్ర గల భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ రాష్ట్ర, జిల్లా మహా సభలు జరుగుతున్న నేపథ్యంలో తిరువూరు పార్టీ కార్యాలయం ఆవరణలో ఈ నెల 23వ తేదీ శుక్రవారం 10 గంటలకు రెండవ మహాసభ జరుగుతుందని నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కె నాగుల్‌మీరా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గస్థాయి నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరు పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.

పుస్తక పఠనం
విజ్ఞానానికి వికాసం

3వ రోజుకు చేరుకున్న గ్రంథాలయ వర్క్ షాప్

విశాలాంధ్ర-విజయవాడ: వేసవి శెలవుల్లో పిల్లలకు పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించేందుకు నగరంలోని పుస్తక మహోత్సవ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ వర్క్‌షాపు గురువారం మూడవ రోజుకు చేరుకుంది. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ఎన్టీయార్ జిల్లా,

మిగతా 2 లో ...

పద్మావతికి ఘన నివాళి

విశాలాంధ్ర-పెదకూరపాడు : సీపీఐ పెదకూరపాడు నిమోజకవర్గ కార్యదర్శి మునగొటి శ్రీనివాసరావు సతీమణి మునగొటి పద్మావతి తాను నమ్మిన సిద్ధాంతం కోసం కమ్యూనిస్టు భావజాలంతో ప్రజల సమస్యల పరిష్కారంలో ముందు ఉండేవారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ అన్నారు. సీపీఐ పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగొటి శ్రీనివాసరావు సతీమణి మునగొటి పద్మావతి అనారోగ్యంతో గురువారంమృతి చెందారు. సమాచారం తెలిసిన వెంటనే సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్దకూరపాడు మండల పరిధిలోని 75 త్యాళ్లూరు గ్రామంలోని తన నివాసానికి చేరుకున్నారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె చేసిన పోరాటాలను, ఉద్యమాలను స్మరించుకున్నారు. జంగాల అజయ్‌కుమార్, మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ పద్మావతి సీపీఐ నిర్వహించే ప్రజా ఉద్యమాలలో పాల్గొంటూ... ఇటు ప్రజలతో, అటు ప్రజా సమస్యల అధ్యయనం చేయడంలో ప్రధాన భూమిక నిర్వహించేవారిని, అటు వంటి ఆమె అనారోగ్యంతో మృతి చెందటంతో పార్టీకి తీరని లోటని సంతాపం తెలిపారు. కడవరకు కమ్యూనిస్టుగా కడితేరిన మునుగోటి పద్మవతి ఆత్మకు శాంతి చేకూరాలని. వాళ్ళ

మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులకు రూ.30 కోట్లు

తరలిస్తున్నారని అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని అన్నారు. వివరాలను సంబందిత శాఖ అధికారులను విచారించడానికి పిలువగా గైర్హాహాజరు కావడంతో ఎందుకు నిర్లక్ష్యంగా ఉంటున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ ప్రశ్నించారు. జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.గౌస్, ప్రజా ప్రతినిదులు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల ఆద్వర్యంలో జరిగే కార్యక్రమాలకు అధికారులు ఎలాంటి సమాచారం అందించడం లేదని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

కృష్ణాజిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలీ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ప్రోటోకాల్ నిబంధనను అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారుల క్షేత్రస్థాయి అధికారులు అనుసరించాలని, ఇందుకు భిన్నంగా ప్రవర్తించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలాలకు కేటాయించిన రూ.30 కోట్లను స్థానిక ప్రజాప్రతినిదులను భాగస్వాములు చేయాలన్నారు. ఎంపీపీలు, జడ్పీటీసీలు గౌరవ వేతన చెల్లింపు ను ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ మాట్లాడుతూ మండలాల పరిధిలో జరిగే అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ తప్పక పాటించాలని, విదిగా స్థానిక ఎంపీపీలు, జడ్పీటీసీలు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా పరిషత్ పనులను పూర్తి చేయాలని, వచ్చే సమావేశానికి నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణరాజ్, ఉమ్మడి కృష్ణాజిల్లా ఎంపీపీలు, జడ్పీటీసీలు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లా వివిధ ప్రబుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసే బొప్పన విజయ్‌కుమార్

అమరావతి ఉద్యమంలో మమేకమై అమరావతి సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసి రమణా లాంటి అనేకమంది గాయకులు, కళాకారులను ప్రోత్స హించి పాదయాత్ర మొత్తంలో తనకంటూ ప్రత్యేక పాత్ర నిర్మించుకున్నారన్నారు. పాటలు రచించడం, ఉద్యమం మీద పుస్తకాలు రాయడం, అదేవిధంగా అన్నిటికీ ఒక గైడ్‌గా మార్గదర్శకంగా నిలిచినటువంటి వ్యక్తి బొప్పన విజయ్ కుమార్ అని కొనియాడారు. ఆయన ఆకస్మిక మరణం అందరిని బాధించిందని అన్నారు. బొప్పన కుటుంబం కమ్యూనిస్టు ఉద్యమంలో పూర్తి కాలం పనిచేసిన కుటుంబంగా వారికి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని ముప్పాళ్ల అన్నారు. బొప్పన విజయ్ కుమార్‌కు సీపీఐ తరపున నివాళులర్పిస్తున్నామని అన్నారు. ఈ సంస్మరణ సభలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం విజ్ఞానానికి వికాసం

స్వేచ్ఛ ఆంధ్ర సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాపుకు విశేషమైన స్పందన లభిస్తోంది. వేసవి శెలవుల్లో పిల్లలు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు విన్నూతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిర్వహకులను తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా వర్క్‌షాపు సమన్వయకర్త గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు జరిగే ఈ కార్యక్రమం ద్వారా సెలవు రోజుల్లో పిల్లలు గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనానికి, మాతృ భాష వికాసాన్ని అందిపుచ్చుకుంటారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను విద్యా సాంస్కృతిక రంగాల్లోకి ప్రోత్సహించాలని సూచించారు. తొలుత పురష్కరించుకుని పుస్తక శోధన, పఠనం, రాయడం, వివిధ రంగానికి చెందిన పుస్తకాలు ఎక్కడ ఉంటాయి, బార్ కోడింగ్ ఎలా ఉంటుంది వంటి గ్రంథాలయ శాస్త్ర సంబంధ విషయాల పరిశీలన, బుక్ మార్క్స్ తయారు చేయడం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలైన పిల్లలకు పుస్తకాలను జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ వర్క్‌షాపు నిర్వాహకులు మనోహర్ నాయుడు, లక్ష్మయ్య, రెహమాన్, అరసం అరుణకుమార్ తదితరులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అనూహ్య వాతావరణంతో అవస్థలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో గత కొద్దిరోజులుగా నెలకొన్న అనూహ్య వాతావరణంతో ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. ఉక్కిరి బిక్కిరి చేసే ఉక్కపోత, కళ్లు బైర్లు కమ్మేలా ఎండ, కుండపోతగా వర్షం ఒకేరోజులో కనిపిస్తున్నాయి. ఏ సమయంలో ఎలా ఉంటుందో అర్థం కాని వాతావరణంతో ఒకవైపు అనారోగ్య సమస్యలు, వ్యవసాయపరంగా నిరుపయోగమైన పరిస్థితులతో అన్నివర్గాలు అవస్థలకు గురవుతున్నారు.

నరేంద్ర మోదీ అధికారం చేపట్టాక తిరోగమనంలో దేశం

జంగాల అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. గురువారం మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో శాఖ మహాసభ జరిగింది. ఈ సభకు గ్రామ శాఖ కార్యదర్శి ధారా గురునాథం అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జంగాల తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ విధానాల వలన దేశం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, మోడీ అధికారం చేపట్టిన 11 సంవత్సరాల కాలంలో దేశం తిరోగమనంలో పయనిస్తుందని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక అల్లాడిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో అన్నం పెట్టే రైతన్నలను మోసం చేసిన ఘనత కూడా మోడీకే దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అమరావతి రాజధానికి నిర్మాణానికి అప్పులు కాకుండా నిధులు కేటాయించి, అమరావతి రాజధాని పూర్తి నిర్మాణం చేపట్టే వరకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని జంగాల డిమాండ్ చేశారు. కేంద్రం రాజధాని నిర్మాణానికి నిధులు ఇచ్చే విధంగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని ఆయన అన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ దేశ ప్రజల సంపద మొత్తం కార్పొరేట్ అనుకూల వ్యక్తులకు దోచిపెడుతుందని తిరుపతయ్య మండిపడ్డారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ కార్మికులకు నష్టం కలిగించే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని, తిప్పి కొట్టే విధంగా కార్మిక ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు సూపర్ సిక్స్ హామీల పేరుతో అధికారంలోకి వచ్చిందని అయితే మీనమేషాలు లెక్కిస్తుందని ఆయన అన్నారు. దేశంలోని నరేంద్ర మోడీ యువతకు రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని తీరా అధికారంలోకి వచ్చిన నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందుగా మృతిచెందిన మృతి వీరులకు సంతాపాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, పంతగాని మరియదాసు, వెంగళ వెంకటేశ్వరరావు, జాలాది నవీన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు,కాగితాల నాగభూషణం, ఆర్దల వెంకటరామయ్య, జాలాది విజయేంద్ర రావు, జాలాది జయరాజ్, గోలి సాంబయ్య, వెంగళ కొండలు, జాలాది యేసు పదం, మణికంఠ, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

పద్మావతికి ఘన నివాళి

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పద్మావతి మృత దేహాన్ని సందర్శించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏవి ప్రసాద్, సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, షేక్ హుస్సేన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వి రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు భుదల శ్రీనివాసరావు, సీపీఐ గుంటూరు జిల్లా నాయకులు ముప్పాళ్ళ శివశంకర్. రైతు సంఘం నాయకులు ముసునూరి రమేష్ బాబు, విఠల్, రెడ్డి, సీపీఎం నాయకులు బి.సూరిబాబు, మొహిద్దీన్, సీపీఐ నాయకువలు చెన్నకేశవరావు, పోతుగంటి నాగేశ్వరరావు, ముని, ఉదయ శేఖర్, చల్లపల్లి పానయ్య రాజు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ తదితరులు ఉన్నారు.

నేడు అంత్యక్రియలు

కాగా, శుక్రవారం ఉదయం 9 గంటలకు పెదకూరపాడు మండలంలోని 75 త్యాళ్లూరు గ్రామంలో అంతక్రియలు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ తెలిపారు. పద్మావతి అంత్యక్రియలకు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు హాజరుకానున్నట్లు రామకృష్ణ తెలిపారు.

యోగాంధ్రగా బీఆర్‌టీఎస్ రోడ్డు

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో జూన్ 21 వరకు ప్రతిరోజు ఉదయం 5.30 నుంచి 7.30 గంటల వరకు యోగాంధ్ర మాసోత్సవాలు జరుగుతాయని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రోడ్డు-సత్యనారాయణపురం వద్ద ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం జరిగింది. ఈ మాసోత్సవాల్లో కలెక్టర్ , నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు పాల్గొని యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనిషి జీవన నాణ్యతను పెంచేందుకు, శ్రేయస్సుకు యోగా గొప్ప మార్గమని.. రోజూ యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతివృత్తం ఆధారిత యోగా సెషన్లతో పాటు వివిధ పర్యాటక ప్రాంతాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ట్రైనర్లు, పౌరుల రిజిస్ట్రేషన్‌కు ఏర్పాటు చేస్తున్నామని నెల రోజుల పాటు యోగాసనాల అభ్యసనతో పాటు ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్, ప్రాణాయామ ప్రదర్శన, గ్రూప్ యోగా, ఆర్టిస్టిక్ యోగా.. ఇలా వివిధ విభాగాల్లో పోటీలు కూడా నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అద్దె బిల్లులు చెల్లించలేక క్యాంపస్ మూసివేత

విద్యారంగాన్ని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం సాయికుమార్



విశాలాంధ్ర-విజయవాడ: అక్టోబర్ 2019 నుండి ఒంగోలులో రావు అండ్ నాయుడు ఇంజనీరింగ్ కళాశాలలో ట్రిబుల్ ఐటీ ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం సాయికుమార్ గురువారం ఒ ప్రకటనలో తెలిపారు. 1.65 లక్షలు చదరడు అడుగులు విస్తీర్ణలో ఉన్న ఈ కళాశాల భవనానికి ప్రభుత్వం నెలకు రూ 15 లక్షల అద్దె చెల్లిస్తూ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తోందన్నారు. ఎనిమిది నెలల నుంచి అద్దె చెల్లించకపోవడంతో యాజమాన్యం తమ భవనాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో అద్దె అందించకపోవడంతో యాజమాన్యం స్థానికంగా పలు సమస్యలతోపాటు నగర పాలక సంస్థకు ఆస్తి పన్ను దాదాపు రూ 4కోట్లు బకాయి పడ్డారన్నారు. వివిధ రూపాల్లో వస్తున్న ఒత్తిడిలను తట్టుకోలేక తమ భవనాన్ని ఖాళీ చేయాలని పలుమార్లు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అద్దె బకాయిలను చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తమకు ఎటువంటి సంబంధంలేదనట్లుగా క్యాంపస్‌ను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ఈ నిర్ణయంతో విద్యార్థుల భవిష్యత్తు ఏమైపోవాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగాన్ని గాలికివదిలేసి కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తోందని మండిపడ్డారు. ఈ భవనంలో ప్రస్తుతం 1300 మంది విద్యార్థులు రెండో సంవత్సరంలో ఉన్నారని చదువు మధ్యలో ఇతర ప్రదేశాలకు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విద్యా సంవత్సరంలో చేరబోయే విద్యార్థులను ఇడుపులపాయి , నూజివీడు ట్రిబుల్ ఐటీలో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని వారి సౌలభ్యం కోసం రావు అండ్ నాయుడు కళాశాల భవనంలోనే తరగతులు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నామని. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని సాయికుమార్ హెచ్చరించారు.

భక్తి పరవశులను చేసిన హరికథా గానాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ శృంగేరి పీఠాధీశ్వరులు శ్రీ భారతీ తీర్థ మహాస్వామి మహాసన్నిధానం, శ్రీ విధుశేఖర భారతి అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ అభయాంజనేయస్వామి వారి జయంత్యుత్సవముల సందర్భంగా మారుతి వ్యాయామశాల సమీపాన మూడు రోజులపాటు జరిగిన హరికథా గానాలు భక్తజనులను భక్తి రస జగత్తులో విహరింపచేశాయి. మొదటిరోజు మంగళవారం బుర్రా పద్మనాభశర్మ భాగవతులు శంకర విజయం, బుధవారం మడమల రాంబాబు భాగవతులు సుగ్రీవ మైత్రి, మూడవ రోజు గురువారం గుడిపాటి సుధాకర్ హనుమత్సందేశం హరికథా గానాలు మానవుడు ఆచరించవలసినటువంటి ధర్మాలు, విధులు, నైతిక విలువలతో పాటు ఆధ్యాత్మిక ధార్మిక చింతనతో భక్తి జాగృతిని కలిగిస్తూ సాగాయి.

జూన్1 నుంచి రేషన్ షాపుల వద్ద సరుకుల పంపిణీ

– దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్..

– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లా వ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల వద్ద జూన్1 నుంచి నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ ఆదేశించారు. సరుకుల పంపిణీపై గురువారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పౌర సరఫరాల అధికారులు, రేషన్ దుకాణాల డీలర్లు, డీలర్ల అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడి వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని, పంపిణీలో డీలర్లు అత్యంత పారదర్శకతతో వ్యవహారించాలని ఏపీఎస్‌టీపీడీఎస్ 2018 ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేసేందుకు పూర్తిస్థాయిలో మాసాంతానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రేషన్ దుకాణాల ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థపై కార్డుదారులకు అవగాహన కల్పించాలన్నారు. రేషన్ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ పంపిణీ చేయాలని ఆదేశించారు. పంపిణీలో టెక్నికల్ సమస్యలు తలెత్తితే ఎప్పటికప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు చల్లా లక్ష్మీనారాయణరెడ్డి, ఎన్.లక్ష్మణబాబు, డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎం.వెంకటరావు, జిల్లా ప్రెసిడెంట్ యు. వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పి.శివప్రసాద్, జిల్లా ట్రెజరర్ ఎం.భూషణం, పౌర సరఫరాల డీటీలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయ దుకాణాల్లో వ్యవసాయశాఖ అధికారులు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన నిల్వలు, స్టాక్ రిజిస్టర్, ఎమ్మార్పీ ధరల అమలు తీరు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. నిబంధనలు అతిక్రమిస్తే, దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. వ్యవసాయశాఖ సహాయ సంచాలకురాలు కె.శశికళ, మండల అధికారి రాజ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు భూమి శిస్తు చెల్లించాలి

విశాలాంధ్ర -పమిడిముక్కల: రైతులు తమ భూములకు సంబంధించిన నీటి తీరువా (భూమి శిస్తు) సమీపంలో ఉన్న సచివాలయంలో చెల్లించాలని తహశీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు.ఈ ఆయన మాట్లాడుతూ రైతులు చెల్లించిన శిస్తు నేరుగా నీటి సంఘాలకు బదిలీ చేసి వాటితో పంట కాలువలు అభివృద్ధి చేయడం జరుగుతుందని రైతులు సదరు విషయాన్ని గమనించి నీటి తీరువా చెల్లించాలని కోరారు.

ఓటర్ల జాబితా పరిశీలన

అర్హులైన యువత ఓటు నమోదు చేసుకోవాలి : డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం

విశాలాంధ్ర-విజయవాడ: ఓటర్ల జాబితా పరిశీలనలో వివిధ రాజకీయ పక్షాలు అధికారులకు సహకరించాలని, అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈసీఐ ఆదేశాల మేరకు ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈఆర్వో, డీఈవో, సీఈవో తమతమ పరిధిలో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పక్షాలు వారి బూత్ లెవెల్ అసిస్టెంట్లకు సూచనలు చేసి వారి పరిధిలోని బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఎవరైనా మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా వారి పేర్లను బీఎల్‌వోకు తెలియపరచాలన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వారి విషయమై ఫారం-8 నమోదు చేసి, సరిచేసేందుకు సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించిన వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందజేశారు. రాష్ట్రానికి సంబంధించి శ్రీకాకుళం నుంచి బాపట్ల జిల్లా వరకు 1 నుంచి 100 నంబర్ల నియోజకవర్గాల వరకు ఒక్కో నియోజకవర్గం నుంచి ఒక్కో బీఎల్‌వో లేదా బీఎల్‌వో సూపర్‌వైజర్‌కు జూన్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో మొదటి విడత శిక్షణ ఉంటుందని ఎన్నికల సంఘం తెలియజేసినట్లు వివరించారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్వో నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సలీమ్, డీవీ కృష్ణ (సీపీఎం), కె.పరమేశ్వరరావు (ఆప్), తరుణ్ కాకాని (బీజేపీ), బి.అనిల్ (టీడీపీ), జె.శ్రీనివాస్ (జనసేన) పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర-పెదపారుపూడి : హనుమత్ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామ చెరువుగట్టు సెంటర్లో ఆంజనేయ స్వామి గుడి వద్ద గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు సేకరించారు. అనంతరం మండలంలోని భారీ అన్న సమారాధన కార్యక్రమం ఆలయ ట్రస్ట్ బోర్డ్ కమిటీ చైర్మన్ కొప్పురావూరి లక్ష్మోజి ఆధ్వర్యంలో వేల సంఖ్యలో అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షుడు వెంట్రప్రగడ చంద్రశేఖర రావు, గ్రామస్తులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యోగాబ్యాసం నిత్యకృత్యం కావాలి

విశాలాంధ్ర, ఉయ్యూరు : యోగా సాధన ప్రతి మనిషికి నిత్య కృత్యం కావాలని ఎంపీడీఓ జివిస్సి శేషగిరిరావు పిలుపునిచ్చారు. యోగా మాసం రెండవ రోజు మండలాలను ముదునూరులో యోగపై అవగాహన ర్యాలీ నిర్వహించి, మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి మానసిక ఉల్లాసానికి యోగ మంచి సాధనమని సూచించారు.

భవిష్యత్ విద్యుత్ వాహనాలదే !

ఛార్జింగ్ సొల్యూషన్‌లను ప్రారంభించిన ఎంఎస్‌ఎంఈ మంత్రి డా. శ్రీనివాస్.

విశాలాంధ్ర-విజయవాడ, (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్‌లో పరిశుభ్రమైన, పర్యావరణహిత ఇంధనాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎంఎస్‌ఎంఈ శాఖ మంత్రి డా. కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. భవిష్యత్తు విద్యుత్ వాహనాలదేనని, వాటిని ప్రోత్సహించేందుకు సబ్సిడీలు, రాయితీలతోపాటుగా అవసరమైన సహకారాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు. విజయవాడ క్లబ్‌లో గురువారం ప్రముఖ విద్యుత్ వాహనాల ఉత్పత్తుల తయారీ సంస్థ డీజేటీ హైకా ఆధ్వర్యంలోని అధునాతన ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మంత్రి డా. శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశుభ్రమైన, స్థిరమైన రవాణాను ప్రోత్సహించే దిశగా ఒక అద్భుతమైన అడుగు ఇది అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీజేటీ హైకా అభివృద్ధి చేసిన 60 కిలోవాట్ డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ మెషిన్, 240 కిలోవాట్ డీసీ అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ మెషిన్, 3.3 కిలోవాట్, 7.4 కిలోవాట్ ఏసీ ఛార్జర్‌లను రాష్ట్రంలో ప్రారంభించడం ఒక గొప్ప ముందడుగు అని పేర్కొన్నారు. విద్యుత్ వాహనాలు(ఈవీ) శబ్ద, వాయు కాలుష్యాలను తగ్గించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. పర్యావరణ కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో సమాజం శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అందుకు ప్రత్యామ్నాయంగా విద్యుత్ ఆధారిత వాహనాల వైపు మళ్లాల్సిన అవసరం ఉందని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. మనం నివసించే పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవడమే కాకుండా, స్వచ్ఛమైన సాంకేతికత, పర్యావరణహిత ఇంధనాన్ని ప్రోత్సహించాలని మంత్రి డా. శ్రీనివాస్ కోరారు. తద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశీయంగా ఈవీ విస్తృతిని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు సబ్సిడీలు, ప్రోత్సాహకాలను అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయని వివరించారు. ఈ సహకారం వినియోగదారులు, వ్యాపారులు పర్యావరణహిత వాహనశ్రేణి వైపు మారడాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర



విశాలాంధ్ర-కూచిపూడి : హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం హనుమాన్ శోభాయాత్రని అంగరంగ వైభవంగా నిర్వహించారు.. మొవ్వమండలంలో ఆధ్యాత్మిక కేంద్రమైన పెదముత్తేవి శ్రీకృష్ణాశ్రమంనుంచి ఈ శోభాయాత్ర బయలుదేరి మొవ్వ, కూచిపూడి, కారకంపాడు కొండవరం మీదుగా పెదముత్తేవి గ్రామానికి చేరుకొంది. ఈ సందర్భంగా అయ్యంకి అడ్డరోడ్డు వద్ద గల ఆంజనేయస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శోభాయాత్రకు ముముక్షుజనమహాపీఠాధిపతి ముత్తేవిగౌర కృష్ణ గురూజీ నేతృత్వం వహించగా కూచిపూడి ఎస్ఐ కె ఎన్ విశ్వనాథ్ గుడివాడడివిజన్ పరిధిలోని సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. అలాగే వేములవాడ ఆంజనేయ స్వామి గుడి వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన మన గుడి కార్యక్రమం సందర్భంగా గ్రామంలో శోభాయాత్రనిర్వహించి సామూహిక హనుమాన్ చాలీసాపఠించారు.

CHANGE OF NAME

I, **TIRUMALASETTY VARUN TEJA , S/o. T. ANJANEYULU** resident of 31-5-29, Prakash Rao Street, Maruthi Nagar, Vijayawada - 520004 hereby states that my mother's name is **TIRUMALASETTY LAKSHMI** and not **T. LAXMI.** Hereafter my mother's name is **TIRUMALASETTY LAKSHMI, W/o. T. ANJANEYULU.**

ప్రకటన

నా క్లయింట్ అయిన **సానికొమ్ము లక్ష్మీ ప్రియాంకా,** D/o. శివా రెడ్డి, నివాసము : CMR రెసిడెన్సీ, విష్ణువర్ధన రావు వీధి, ఫ్లాట్ నెం.302, సూర్యరావు పేట, విజయవాడవార్ల సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని, విజయవాడ కాపురస్తులు అయిన **1) బొడ్డు నాగార్జున రావు,** S/o. లేటు నాగేంద్రుడు , **2) బొడ్డు రాహుల్ రాజ్,** S/o. **నాగార్జున రావు మరియు 3) బొడ్డు మహేంద్ర,** S/o. నాగార్జున రావు వారాల నుండి విక్రయ దస్తావేజు పొంది సదరు షెడ్యూలు దాఖల స్థిరాస్థిని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు **నెం.11224/2022రుగా** రిజిస్టర్ చేసుకోబడిన దిగువ షెడ్యూలు ఆస్తిని స్వాధీన పరచుకొని G+3 డాబా ఇంటిని నిర్మించు కొని సర్వ సంపూర్ణ నిర్వివాద యాజమాన్య హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. సదరు దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని నా క్లయింట్ క్రయం పొందుటకు అంగీకరించి వారితో **ది.22.05.2025న** విక్రయ ఖరారు అగ్రిమెంట్ పొందియున్నారు. కావున షెడ్యూలు ఆస్థిపై ఎవరికైనను, ఏ విధమైన అభ్యంతరములు గాని, హక్కులు గాని, క్లెయిమ్‌లుగాని, కోర్టు అటాచ్‌మెంట్‌లు గాని, దావా తగాయిదాలు కానీ, ఇతరత్రా అక్షేపణలు, అభ్యంతరములు యున్న యెడల **ఏడు (7) రోజుల** లోపల లిఖిత పూర్వకముగా రిజిస్టర్ పోస్ట్ ద్వారా తెలియపరచవలసినదిగా కోరడమైనది. తదుపరి వచ్చు క్లెయిములు, మా క్లయింటులను, బైండు చేయజాలవు అని తెలియజేయుటమైనది.

షెడ్యూలు : ఎన్.టి.ఆర్.జిల్లా,లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ వారి యిలాకా , విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, విజయవాడ విలేజ్ పోర్షన్ ఆర్.యస్, నెం.29రు దాఖలా ఉత్తరం వైపు చ. గ.198-0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము అందలి G+3గల డాబా ఇంటికి **హద్దులు : తూర్పు:** అ.33-0లు వెడల్పు గాల రోడ్డు, **దక్షిణం:** బొడ్డు నాగార్జున , బొడ్డు రాహుల్ మరియు బొడ్డు మహేంద్ర గార్ల ఆస్తి, **పడమర :** సంద్రు ఆల్ ఫ్రెడ్ బాబు గారి ఆస్తి, **ఉత్తరం :** గంటా వెంకట సుబ్బా రెడ్డి గారి ఆస్తి.

యీ నాలుగు హద్దుల మధ్య చ.గ 198-0లు లేక చ.మీ.165-55ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము అందలి G+3గల డాబా ఇంటిని మరియు యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహా.

డి. ఆంజనేయ ప్రసాద్ , న్యాయవాది,
FF 21,SKDM కాంప్లెక్స్, opp : స్వగృహ ఫుడ్స్, అరండల్‌పేట , ఏలూరు రోడ్, విజయవాడ -520 002. సెల్ : 9866104927.
తేదీ : 22.05.2025

పట్టుదల, క్రమశిక్షణతో విజయం సాధించవచ్చు

ఎంపీ వల్లభనేని బాలశౌరి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : విజయాలు ఒక రోజులో రావని, పట్టుదల, క్రమశిక్షణతో విజయాలు సాధించవచ్చని ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. కృష్ణావిశ్వవిద్యాలయంలో గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి అచీవర్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎస్పీ ఆర్. గంగాధరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థికి ఉద్యోగమే చివరిఅవకాశం కాదని, రెడ్‌బస్ వ్యవస్థాపకులు ఫణీంద్రశర్మ, రెడ్డి ల్యాబ్స్ వ్యవస్థాపకులు అంజిరెడ్డి వంటి వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని మరింత ఎదగాలని పేర్కొన్నారు. కృష్ణావిశ్వవిద్యాలయంలో అథ్లెటిక్ ట్రాక్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, టెన్నిస్ కోర్టు నిర్మాణం కోరుతూ కేంద్రప్రభుత్వంకు ప్రతిపాదన చేయడం జరిగిందని, వాటి సాధనకు కృషి చేస్తానని ప్రకటించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్. గంగాధర రావు మాట్లాడుతూ చిన్న కుటుంబంలో జన్మించిన తాను విద్యను నమ్ముకొని ఈ స్థాయికి చేరుకున్నానని, విద్యార్థులు ఆతకాయి వ్యవహారాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ మాట్లాడుతూ రెండున్నర లక్షల నుండి నాలుగు లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని, వ్యక్తిగత నైపుణ్యం పెంచుకుంటే మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణావిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష, అధ్యక్షతన డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య వై.కె. సుందర కృష్ణ, సమన్వయకర్త డా. కిషోర్, పలు విభాగాల ఆచార్యులు, సహాయ ఆచార్యులు పాల్గొని ఉద్యోగాలు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం చేసి వారి చేతుల మీదుగా నియామక పత్రాలు అందచేశారు.

డి.ఎం.యూలను కొనసాగించాలి

విశాలాంధ్ర-గుడివాడ: ప్రజా పంపిణీలో ఉపయోగకరంగా ఉన్న సంచారవాహనాలను రద్దు చేయాలని, రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం నిర్ణయించటం విచారకరమని సిపిఎం పట్టణ కమిటీసభ్యులు లంకా సురేంద్ర, ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కృష్ణాజిల్లా కన్వీనర్ కొమ్ము సురేష్, సీఐటీయూ నాయకులు రేపానికొండాలు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, యధాతధంగా కొనసాగించి, నిత్యావసరవస్తువులను ప్రజలకివ్వాలని అన్నారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : యలమర్రు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయని, యలమర్రు పరిసర గ్రామాల విద్యార్థులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగించుకోవాలని గ్రంథాలయ అధికారిణి జె. విజయలక్ష్మి గురువారం కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, పాల్గొన్నారు.

కొండపల్లి ప్రసాదరావుకు నివాళులు

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి మండల సీనియర్ రిపోర్టర్, మోపిదేవి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండపల్లి

శ్రీనివాసరావు తండ్రి దివంగత కొండపల్లి ప్రసాదరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం మోపిదేవి శివారు రావి వారి పాలెం గ్రామం లో జరిగింది. ఈ కార్యక్రమానికి అమరావతి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, విశ్రాంత డీఎస్పీ పోతురాజు, హాజరై కొండపల్లి ప్రసాదరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కొండపల్లి ప్రసాదరావు తన సర్వీస్ కాలంలో ఎంతో నిబద్ధత ఉద్యోగ బాధ్యతలను నిర్వహించారని పలువురు కొనియాడారు. నివాళులర్పించిన వారిలో తాడిగడపకి చెందిన రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, అవనిగడ్డ వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వర రావు, జేజే లిఫ్టింగ్ అండ్ షిఫ్టింగ్ అధినేత సాయి, పాగోలు రాజేంద్ర ప్రసాద్, కే. కొత్తపాలెం శివాలయ వ్యవస్థాపకురాలు రామశెట్టి నాగరాణి , జనసేన పార్టీ నాయకులు మోపిదేవి మండల ఉపాధ్యక్షులు మేరకనపల్లి నరేష్, కోడూరు మండల బీసీ సంఘం అధ్యక్షులు కొండవీటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా సచివాలయం

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలో అసంపూర్తి సచివాలయాల దర్శనంతో ప్రజలు, సిబ్బంది నానా అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. గత ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం సచివాలయ భవనాలకు రూ.40 లక్షలు కేటాయించి అట్టహాసంగా శంకుస్థాపన చేసి నిర్మాణం ప్రారంభించిన సచివాలయాలు నేటికీ పూర్తి కాకపోగా మొండి గోడలతో పిచ్చి మొక్కలతో అధ్వానంగా తయారైయ్యాయి.గత ప్రభుత్వం కాంట్రాక్టర్ల లకు బిల్లులు చెల్లించక పోవడం మే కారణమని సమాచారం.కృష్ణాపురం,చోరగుడి ఐనపూరు హనుమంతపురం మంటాడ గ్రామాల సచివాలయాలలో కొన్నింటికి కరెంటు, కిటికీలు దర్వాజాలు పెట్టి ప్లాస్టింగ్ కూడా చేయవల్సి ఉంది.చాలీ చాలని గదుల్లో ఇటు సచివాలయ, అటు పంచాయితీ సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. కొన్ని చోట్ల అద్దె భవనాల్లో సచివాలయాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు అసంపూర్తి భవనాలను పూర్తి చేయ్యాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై పంచాయితీ రాజ్ ఎ.ఇ.పృధ్వీరాజ్ నుంచి వివరణ కోరగా సచివాలయ గుత్తేదారు నికి బిల్లులు రాకపోవడంచే జాప్యం అవుతోందని, ప్రభుత్వానికి సచివాలయలపై నివేదిక ఇచ్చామని తెలిపారు.

అన్న క్యాంటీన్లలో ఇబ్బంది ఉండకూడదు

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అన్న క్యాంటీన్లకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండరాదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక గాంధీజీ మహిళా కళాశాల వద్ద అన్న క్యాంటీన్‌ను కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న ప్రజలతో కమిషనర్ స్వయంగా మాట్లాడి ఆహార నాణ్యత, అన్న క్యాంటీన్లలో వసతులపై ప్రజలను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్న కాంటీన్లకు వచ్చే వారికి ఏవిధమైన సమస్యలు, ఇబ్బంది కలగకుండా అధికారులు ఆహార నాణ్యత, ఇచ్చే టోకెన్లు, కల్పిస్తున్న వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు తమ తమ క్యాంటీన్లను పరిశీలించి మరమ్మతులుంటే తక్షణం మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.నగరపాలక సంస్థ పరిధిలోని అన్నా క్యాంటీన్లలో సమస్యలు క్యాంటీన్లుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ మచిలీపట్నం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : తెలుగు దేశం పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం మినీ మహానాడులో నగర కార్పొరేషన్ అధ్యక్షులుగా లోగిశెట్టి వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా బచ్చుల అనిల్ కుమార్‌లు ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు తీసుకున్న అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అందరినీ కలుపుకుంటూ బాధ్యతతో పార్టీని మరింత పటిష్టం చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. స్వర్గీయ అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎంతో మంది నాయకులను తెలుగుదేశం పార్టీ తయారు చేసిందని, నూతన కమిటీ సభ్యులు చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఉంటూ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రకు పార్టీకి ప్రజల్లో మంచి పేరు తీసుకొచ్చే విధంగా పనిచేయాలన్నారు. నగరంలోని 50 డివిజన్లలో కార్పొరేషన్ ఎన్నికల్లో మున్సిపాలిటీపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్నం శివనాగేశ్వరరావు, పివి. ఫణికుమార్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చి రొట్ట విత్తనాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పెదన: రెండు రోజుల్లో జీలుగా, పిల్లి పెసర విత్తనాలు అందుబాటులోకి రానున్నాయని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పెదన ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారిణి నూరున్నిసా కోరారు. ఇందుకోసం రైతులకు కావలసిన విత్తనాలను ఇప్పటికే పిల్లి పెసర 170 క్వింటాళ్ళు, జీలుగా 170 ప్రతిపాదన పంపించినట్లు ఆమె తెలిపారు. మండల పరిధిలో సుమారు 8312 హెక్టార్ల వరి పంట సాగు అవుతుంది. ఇందుకోసం 2,178 క్వింటాళ్లు పచ్చిరొట్ట విత్తనాలు మన మండలానికి అవసరమని అన్నారు. అందుకోసం కావలసిన పచ్చిరొట్ట విత్తనాల ప్రతిపాదనను పంపించినట్లు ఆమె తెలిపారు. ఒక్కో ఎకరానికి 10 కేజీల చొప్పున 5 ఎకరాలకు ఈ విత్తనాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. అయితే ఈ విత్తనాలు ఒక కేజీ రూ. 123 ఉండగా అందులో 50% సబ్సిడీ గాను రూ. 65 చెల్లించి ఈ విత్తనాలను రైతులు కొనుగోలు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి నరసింహారావు కోరుచున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ఏ అండ్ టి గ్రూపులో కామర్స్ సబ్జెక్టు విద్యా బోధనకు అతిథి ఫ్యాకల్టీ కి దరఖాస్తు లు కోరుతున్నామని ఈ పోస్టుకు క్వాలిఫికేషన్ ఎం సి ఓ ఎం ద్వితీయ స్థానంలో పాసై 50 శాతం మార్కులతో పీజీలో ట్యాగ్జేషన్స్ సబ్జెక్టు స్పెషల్ లైజేషన్ ఉండాలన్నారు. అర్హత ఉన్నవారు ఈనెల 26వ తేదీ సోమవారం లోపు రెండు చెట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కు అందజేయాలని గురువారం కోరారు.

ఏ.కొండూరు ఎంపీడీవోగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఏ కొండూరు ఎంపీడీఓగా బొజ్జ గాని శ్రీనివాసరావు గురువారం విధులకు హాజరయ్యారు ఆయన గతంలో కంచికచర్ల ఈఓపిఆర్డిగా పనిచేస్తూ ప్రమోషన్ పై ఏ కొండూరు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన్ను పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సత్కరించారు.

ప్రతీ డ్వాక్రా మహిళా వ్యాపారవేత్త కావాలి

విశాలాంధ్ర-పెదకాకాని : ప్రభుత్వ సంకల్పం మేరకు ప్రతి డ్వాక్రా మహిళ వ్యాపారవేత్త కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయలక్ష్మి అన్నారు. గురువారం పెదకాకాని గ్రామానికి చెందిన డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న వ్యాపార సంస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కరుణ వాకాటి ఆదేశాల మేరకు రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల అభివృద్ధికి, వారి కుటుంబ అవసరాలకు కావలసిన ఖర్చులను ప్రణాళికలను రూపొందించారని, అందులో భాగంగా పెదకాకానిలో పలు మహిళా వ్యాపారవేత్తలు నిర్వహిస్తున్న వ్యాపార సంస్థలను పరిశీలించామన్నారు. మండల, గ్రామ స్థాయిలలో డ్వాక్రా వ్యాపారవేత్తలను గుర్తించి వారికి కావాల్సిన నిధులను బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, ఇతర శాఖల సమన్వయంతో అందించనున్నట్లు తెలియజేశారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి సహకారంతో మారుతి మహిళా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తాడేపల్లి నులకపేట, ఉండవల్లి సెంటర్‌లో కళా జాతర బృందాలతో వీధి నాటకాల ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్‌పై గురువారం అవగాహన నిర్వహించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ఎలా వ్యాపిస్తుంది ఈ వ్యాధి రాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. అలాగే హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు లేకుండా వారితో ఎలా నడుచుకోవాలో వివరించారు. హెచ్ఐవీ ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గురించి సుఖవ్యా ధులు, కండోమ్ గురించి వివరించారు. యాక్ట్ 2017 గురించి అవగాహన కల్పించారు. తాడేపల్లి పీహెచ్‌సీ డాక్టర్ శాంత కుమారి, ఎల్‌టీ రాఘవేంద్ర, మారుతి మహిళా సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పి.గంగాభవాని, ఏఎన్ఎం ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక శాఖా గ్రంథాలయంలో 22వ అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం గురువారం గ్రంథాలయ అధికారిని పి.సుభాషిని అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహన్ రావు, విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, వార్డు మెంబర్ వెలినేని శివయ్య, చుండూరు ప్రసాదరావు, గేరా రామస్వామి, మేడిద రవి, పాఠకులు పాల్గొన్నారు.

గర్భిణీలకు ప్రత్యేక క్యాంప్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రీ ఎక్లాంప్షియా దినోత్సవం సందర్భంగా గుంటూరు పట్టణం ఎన్‌జీఓ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ)డాక్టర్ కొర్ర విజయలక్ష్మి అధ్యక్షతన గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక క్యాంపు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి గర్భిణీ స్త్రీలలో హైరిస్క్, హైపర్ టెన్షన్, ప్రీ ఎక్లాంప్షియా లక్షణాలు, దుష్పరిణామాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. అవగాహన కల్పించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు, డీపీహెచ్ఎన్ఓ ఇన్ ఛార్జ్ డాక్టర్ ప్రియాంక, వైద్యాధికారి అంజు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటా: మాలేపాటి

విశాలాంధ్ర-తాడేపల్లి : రైతులకు అండగా ఉండి వారు పండించిన పంటలకు మంచి ధర అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి న్యాయం చేస్తానని ఆంధ్ర రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. గురువారం ఆంధ్ర రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయం వద్దేశ్వరంలో వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమక్షంలో ఆంధ్ర రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా మాలేపాటి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నాది రైతు కుటుంబమని, 1983 తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచి పార్టీలోనే కొనసాగుతున్నామని, నా తండ్రి జడ్పీటీసీగా పార్టీ పదవులు చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి 74 సంవత్సరాల వయసులో 18 గంటలు పనిచేస్తున్నారని, మేము కూడా కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామని అన్నారు.

స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పొన్నూరు : హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం పొన్నూరు పట్టణంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కుటుంబ సమేతంగా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి అమర్నాథ్ స్వాగతం పలికారు. హనుమాన్ జయంతి సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చింతలపూడిలో: హనుమాన్ జయంతి సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కుటుంబ సమేతంగా చింతలపూడిలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తితో పూజల్లో పాల్గొన్న ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించి, ఆశీస్సులు అందించారు.

బిడ్డల్లో దేశభక్తిని నింపాలి: మేడా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతీయ తల్లిదండ్రులు బిడ్డల పెంపకంలో దేశభక్తిని నింపా లని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయుల సాహస మరణం దేశభద్రతకై ఉండాలే తప్ప దేశద్రోహానికి కాదన్నారు. భారతీయుల పాఠ్యాంశాల్లో స్వదేశీ చారిత్రక త్యాగాలను, పోరాటాలను ఒక సబ్జెక్టుగా ఉండేలా చూడాలని ప్రభుత్వాలకు సూచించారు. ప్రస్తుత భారతీయ పాఠ్యాంశాల్లో భారత్‌ను ఆక్రమించుకున్న ఆక్రమణదారులకు ఉన్న ప్రాధాన్యత మన భారతీయుల త్యాగాలు.. పోరాటాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న కొన్ని వ్యవస్థలను రద్దు చేసి ప్రజలకు ప్రభుత్వాలపై పూర్తి నమ్మకం కల్పించాలని, దేశద్రోహం చేయని ఏకైక పౌరులు భారతీయులని ప్రపంచానికి తెలియజేయాలని, అందుకు ప్రస్తుత పాలకులను పూర్తిగా సంస్కరించు కోవాలని సూచించారు. మతం మనుషులను నాశనం చేస్తుందని, ధర్మం వ్యవస్థలను, సమాజాన్ని నిరంతరం కాపాడుతుందని పేర్కొన్నారు. నేటి కలియుగ యుగంలో సెలబ్రీటీలుగా చలామణి అవుతున్న వారిలో అనేకులు రాక్షసులు, సన్నాసులేనని, వీరు బ్రతుకు జీవితాన్ని మాత్రమే గెలుస్తారు కానీ మరణాన్ని మాత్రం గెలవలేరన్నారు.

స్వామివారికి దేగల పూజలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హనుమాన్ జయంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ)చైర్మన్ దేగల ప్రభాకర్ ఏటుకూరు బైపాస్ రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు.. సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

పొగాకు నిల్వల నమోదు

విశాలాంధ్ర-కాకుమాను : రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు పొన్నూరు సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు వి.రామకోటీశ్వరి స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారిని కె.కిరణ్‌మైతో కలిసి గురువారం మండలంలోని రైతులు వద్ద ఉన్న పొగాకు నిల్వలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నమోదు చేసిన వివరాలను పై అధికారులకు పంపించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రాజధానిలో యాంటీ బాంబు టీమ్ మాక్ డ్రిల్

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని పరిధిలోని తుళ్లూరు మండలం వెంకటపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దగ్గర సీడ్ యాక్సెస్ రహదారిపై యాంటీ బాంబ్‌టీమ్ గురువారం మాక్ డ్రిల్ నిర్వహించింది. పాక్ ఉగ్ర దాడి నేపథ్యంలో రక్షణ చర్యల్లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో భద్రతను దృష్టిలో పెట్టుకుని గుంటూరు ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో బాంబు డిస్పోజల్(బీడీ) టీమ్ మాక్ డ్రిల్ చేపట్టిందని చెప్పారు. సీడ్ యాక్సెస్ రహదారి వెంట గుర్తుతెలియని ప్రదేశంలో బాంబు మెటీరియల్‌ను ముందుగా దాచి ఉంచామని, డాగ్ స్క్వాడ్ ద్వారా దానిని ఖచ్చితంగా గుర్తించడం జరిగిందన్నారు. తనిఖీ టీం పనితీరు సరిగ్గా ఉందో లేదో తెలుసుకునేందుకు కూడా మాక్ డ్రిల్ నిర్వహించామన్నారు. రాజధాని ప్రాంతంలో డ్రోన్ ద్వారా భద్రతా చర్యలను పర్యవేక్షిస్తామన్నారు. రాజధాని నిర్మాణ పనులకు వివిధ రాష్ట్రాల నుంచి వేల మంది కొత్తవారు వస్తున్నారని, డ్రోన్‌ల ద్వారా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులు తమ దగ్గర పనిచేసే కార్మికులు, సిబ్బంది వివరాలను పోలీసు శాఖకు తెలపాలన్నారు. దీంతో నేరచరిత్ర కలిగిన వ్యక్తులను గుర్తించే వీలుంటుందని అన్నారు.

ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకున్న మాదల చైతన్య

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అనంత వరప్పాడులోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో జనచైతన్య ప్రాపర్టీస్, శ్రేష్ట గ్రూప్ చైర్మన్ మాదల చైతన్య స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రెండు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి నారా లోకేష్‌కు ఆ దేవుడు అండగా ఉండాలని కోరారు.

ఘనంగా హనుమజ్జయంతి

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలో, పరిసర గ్రామాలలో గురువారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెదకాకానిలోని రెడ్డి వారి బావి దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో సువర్చల సమేత హనుమత్ కళ్యాణం జరిపించారు. స్వామివారిని ఐజీ సరిత దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జనసేన నాయకులు వడ్డానం మార్కండేయులు బాబు ఉత్సవాలలో పాల్గొన్నారు. కమిటీ నిర్వాహకులు వీరిశెట్టి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా స్వామివారికి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిపామని, సుమారు 8 వేల మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశామని తెలియజేశారు. ర్యాలీలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు పున్నమ్మ చెరువుపై విచారణ

విశాలాంధ్ర-తాడికొండ : పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం అడ్డరోడ్డు పున్నమ్మ చెరువు విషయమై విచారణ జరగనుంది. 8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువును కొందరు ప్రబుద్ధులు అధికారులతో కుమ్మక్కై కాజేచేశారు. ఏప్రిల్ 14న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంబేద్కర్ జయంతి సందర్భంగా పొన్నెకల్లు విచ్చేశారు. సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకర్ రావు ఆధ్వర్యంలో పున్నమ్మ చెరువు విషయమై ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల జేసీ భార్గవ్ తేజ చెరువును పరిశీలించారు. ఈ మేరకు నేడు విచారణ జరగనుంది. అన్ని రాజకీయ పార్టీలు విచారణకు హాజరుకావాలని శివశంకర్ రావు విజ్ఞప్తి చేశారు.

వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గురువారం సీఐ వీర నాయక్ వాహనాలను తనిఖీ చేశారు. నెంబర్ ప్లేట్స్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, వాహనాల డాక్యుమెంట్స్ సరిగా లేని వారికి అపరాధ రుసుం విధించారు. వాహనలు నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారి తల్లిదండ్రులకు మైనార్టీ తీరకుండా పిల్లలకి ఎవరు వాహనాలు ఇవ్వరాదని, ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిఒక్కరూ తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

ఎంపీ, మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-నరసరావుపేట: హనుమజ్జ యంతి సంద ర్భంగా గురు వారం వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థానిక రామిరెడ్డి పేట లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితోపాటు కంజుల రామకోటి రెడ్డి, పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం జనరల్ సెక్రెటరీ పడాల చక్రా రెడ్డి, పల్నాడు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి, బీసీ సంఘం నాయకులు అచ్చి శివ కోటి, రొంపిచర్ల మండల వైసీపీ నాయకులు పొలిమేర వెంకట రెడ్డి, నరసరావుపేట నియోజకవర్గ పార్టీ ఇంటలెక్చువల్ వింగ్ అధ్యక్షులు పల్లెర్ల మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుకుమారన్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-రాజుపాలెం: భారత సాంస్కృతిక సహకార స్నేహసంఘం (ఇస్కఫ్) జాతీయ కార్యదర్శి టి.ఎస్.సుకు మారన్ మృతి పట్ల పల్నాడు జిల్లా ఇస్కఫ్ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తమ ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. సీపీఐ సత్తెనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు, ఇస్కఫ్ పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నరసింహారావు, లక్ష్మయ్య, రాజు, పల్నాడు జిల్లా ఇస్కఫ్ నాయకులు బెజగం రవి కుమార్, అంజలి కోటేశ్వరరావు సంతాపాన్ని తెలిపారు.

ప్రసన్నాంజనేయ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పిడు గురాళ్ల: శ్రీ మద్విరాట్ పోతు లూరి వీరబ్ర హ్మేంద్ర స్వామి గుడిలో వేంచేసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి జయంతి వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో మార్కెట్ యార్డు దగ్గర వేంచేసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకున్న నిఖిల్ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. జయంతి నేపథ్యంలో యజ్ఞ మహోత్సవం బ్రహ్మశ్రీ కొమ్మూరి విశ్వపాచార్యుల ఆధ్వర్యంలో వేదోక్తముగా సాగింది. వేడుకలు దేవస్థాన అధ్యక్షులు గుండా నారాయణరావు, వడ్డవల్లి రమేష్, నెమలికొండ శ్రీనివాసాచారి, దార్ల ఆంజనేయచారి ఆధ్వర్యంలో కన్నుల పండుగలా జరిగాయి. కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షులు పొందురంగ శ్రీనివాసరావు, సుతారు మల్లేశ్వరరావు, వడ్డవల్లి సాంబశివరావు, జనసేన మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

బొల్లా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - వినుకొండ : హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం వినుకొండ పట్టణంలోని గుంటి ఆంజనేయస్వామి ఆలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఏసి మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులకు కోపం ఉంటే

నాపై తీర్చుకోండి.. వృద్ధులపై కాదు: బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గం లోని కొండ్రముట్ల గ్రామంలో రేషన్ డీల ర్‌గా పనిచేస్తున్న ఎం.నర్సారెడ్డిపై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపుతోంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోగా వెన్నుముకకు ఇబ్బందిగా ఉన్నందున గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి సిఫార్సు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, నర్సారెడ్డిని ఆసుపత్రిలో పరామర్శించిన వైసీపీ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అభివృద్ధిని పక్కనపెట్టి తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి, దాడులకు పాల్పడుతూ రాజకీయ కక్ష తీర్చుకుంటుందని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. ప్రజల నమ్మకంతో న్యాయబద్ధంగా గెలిచినవారిపై ఇలాంటివి చేయడం బాధాకరం అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు.

కడప మహానాడు కోసం వ్యాపార వర్గాల నుంచి భారీ వసూళ్లు చేస్తున్న అధికార పార్టీ

మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ కడపలో నిర్వహించనున్న మహానాడు కోసం వినుకొండలో ఇద్దరు అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు ఆదేశాల మేరకు టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకులు పట్టణంలో వ్యాపార వర్గాల నుండి భారీ వసూలు చేస్తున్నారని బ్రహ్మనాయుడు ఆరోపించారు. ఇటీవల పట్టణ సమీపంలో ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నాం భోజనాలు ఏర్పాట్లు ఉంటాయి అంటూ భారీగా వసూలు చేసిన వారు మళ్లీ ఇప్పుడు మహానాడు అంటూ వివిధ మిల్లులు యజమానుల నుండి భారీగా వసూలు చేస్తున్నరన్నారు. కూటమి నేతలు గ్రూపులుగా ఏర్పడి వివిధ ప్రాంతాలను పంచుకొని డబ్బులు దండుకుంటున్నారని బొల్లా ఘాటుగా విమర్శించారు. ఇక టిడిపి నేతలు వారికే మైన కక్షలు ఉంటే తనపై తీర్చుకోవాలని. వృద్ధులపై పేద కుటుంబాలపై దాడులు చేయడం పిరికిపంద చర్యలు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తాము పారదర్శక పాలన చేస్తామని చెప్పి నేడు ప్రత్యర్థి పార్టీకి చెందిన బడుగు బలహీన వర్గాలను పొలదోలుతున్నారని బొల్లా విమర్శించారు. ఇప్పటికైనా కూటమి నేతలు వైసిపి వర్గీయులపై దాడులు ఆపాలని లేకపోతే తాము కూడా రోడ్లపైకి వచ్చి ఎదురుదాడులు చేయాల్సి వస్తుందని బొల్లా హెచ్చరించారు. బొల్లాతోపాటు యార్డు మాజీ చైర్మన్ అమ్మిరెడ్డి అంజిరెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి సీనియర్ న్యాయవాది ఎం.ఎన్. ప్రసాద్, ఎం.రామ తులసి రెడ్డి, పగడాల వెంకటరామిరెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, బేతం గాబ్రియేలు, నాసర్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వ్యాపార, వాణిజ్యవర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కూటమి ప్రభుత్వంలో వాణిజ్య, వ్యాపార వర్గాల వారు ఎలాంటి ఆందోళన, భయం లేకుండా ప్రశాంతంగా తమ కార్యకలా పాలు సాగించుకునే స్నేహపూర్వక సత్సంబంధాలు ఉన్నాయని, గతంలో మాదిరి వేధింపులు, దౌర్జన్యాలు, బెది రింపులకు స్థానం లేదని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జరిగిన చిలకలూ రిపేట నియోజకవర్గ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. నూతన కార్యవర్గం అధ్యక్ష, కార్యదర్శులు, కొత్త మసు శ్రీనివాసరావు ,అరెకట్ల కోటేశ్వర రావు, కొప్పురావూరి రాధాకృష్ణ, సభ్య లతో ఆయన ప్రమాణం చేయించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసం గించారు. చిలకలూరిపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో అన్నివర్గాల వారు ఉన్నారని, కూటమిప్రభుత్వంలో వ్యాపా రులకు అవసరమైన అన్ని సహాయసహకారాలు అందుతాయని తెలిపారు. వ్యాపారులు కష్టపడి పని చేసుకోవడంతో పాటు, తమ సంపా దనలో కొంత భాగాన్ని ప్రజాసేవకు వెచ్చించాలని, వివిధ మార్గాల్లో పది మందికి సాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రత్తిపాటి సూచిం చారు. ప్రభుత్వం వ్యాపార, వాణిజ్య వర్గాలకు అనేక అవకాశాలు కల్పిస్తోం దన్న ప్రత్తిపాటి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా వ్యాపార రంగంలో అడుగుపెట్టాలనుకునే వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమాల రవి, కందుల రమణ, వక్కలగడ్డ భాస్కర్ రావు, యేల్చూరి వెంకటేశ్వర్లు, వెల్లం పల్లి రవి శంకర్, కనమర్లపూడి రమేష్, మురకొండ మల్లిబాబు, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి పాల్గొన్నారు.

మహానాడు మెడికల్ కమిటీలో డాక్టర్ శ్రీనివాస్‌కు బాధ్యత

విశాలాంధ్ర-గురజాల : గురజాలకు చెందిన శ్రీకాంత్ నర్సింగ్ హో మ్ వైద్యులు, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీని వాస్‌కు కడపలో జరుగు మహానాడు – 2025 రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంపు కమిటీలో చోటు కల్పించారు. ఈ కమిటీలో కన్వీనర్ గా మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, కో కన్వీనర్ గా రాష్ట్ర టిడిపి డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ జెడ్. శివప్రసాద్ తో పాటు మరో 15 మంది సభ్యులు కాగా వీరిలో ఎమ్మెల్యేలు, పార్లమెంటరీ, నియోజకవర్గాల స్థాయి, తెలంగాణ ప్రాంతం నుండి సభ్యులుగా ఉన్నారు. మహానాడు కమిటీలో సభ్యునిగా బాధ్యత ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లకు డాక్టర్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రాష్ట్ర డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ పని చేశారు.

'స్వరనీరాజనం' ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర- మాచర్ల : గాన గంధర్వుడు డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 79వ జయంతిని పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ ఆధ్వర్యాన పట్టణంలోని మానుకొండ కళ్యాణమండపంలో డాక్టర్ ముటుకు కమలాసన్ నిర్వహణలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి జరిగే తెలుగు సినిమా పాటల పోటీల స్వరనీరాజనం ఆహ్వాన పత్రికను స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ బాలు పేరుతో కళాపరిషత్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కళా పరిషత్ పేరుతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళా పరిషత్ అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తి, ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ పులుసు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు, గట్ల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవీన్ మృతదేహానికి నివాళి

విశాలాంధ్ర-గురజాల: ఈనెల 9న యూరప్ దేశం సైప్రస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గురజాల పట్టణానికి చెందిన నల్లా నవీన్ మృతి చెందిన విషయం విదితమే. ఆయన మృతదేహాన్ని గురువారం స్వగ్రామమైన గురజాల తీసుకొని వచ్చారు. స్థానిక శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వద్ద గల స్వగృహంలో ఉన్న నవీన్ మృతదేహానికి టిడిపి యువ నాయకుడు యరపతినేని సాయి నిఖిల్ నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గురజాలలోని కాకతీయ స్వర్ణపురి హిందూ స్మశాన వాటికలో నల్లా నవీన్ అంత్యక్రియలు గురువారం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తుల అశ్రు నయనాలతో జరిగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి, కూటమి శ్రేణులు, స్నేహితులు, పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొనాలి: తహశీల్దార్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, చిలకలూరిపేట తహశీల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ కోరారు. కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ జిల్లాలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ తేదీలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని, దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ వారి పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి సమయాలలో రక్తదానం చేయడం ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చున్నారు.

గ్రంథాలయంలో వేసవి తరగతులు

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం విద్యార్థులకు గేమ్స్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పాల్గొని క్యారమ్ బోర్డ్, కుర్చీలాట ఉత్సాహంగా ఆడుకున్నారు. ఈ కార్యక్రమాలను గ్రంథాలయాధికారి పి.వేణుగోపి పర్యవేక్షించారు.

పిల్లలకు అరటిపండ్లు పంపిణీ చేసిన లాల్ వజీర్

విశాలాంధ్ర-గుం టూరు వైద్యం : రాష్ట్ర మైనార్టీ టీడీపీ జనరల్ సెక్రటరీ షేక్. లాల్ వజీర్ స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గత వారం నుంచి పిల్లలకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గురువారం ఎన్టీఆర్ స్టేడియంలోని సమ్మర్ క్యాంప్‌కు విచ్చేసిన పిల్లలకు లాల్ వజీర్ అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాల్ వజీర్ మాట్లాడుతూ ఆటలు పిల్ల మానసిక, శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయన్నారు. శారీరక ధారుధ్యాన్ని కూడా కలిగి ఉంటారని పేర్కొన్నారు. పిల్లలకు చదువు ఎంత అవసరమో ఆటలు కూడా అంతే అవసరమన్నారు. ప్రతి స్కూల్‌లో విధిగా కోచ్‌లను నియమించి వారి ద్వారా పిల్లలకు మంచి ఆటలను నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, డి.శ్రీనివాస్, హరిబాబు, అబ్దుల్ ఖాదర్, సంధ్య, కమల, లాఫింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

31న మెగా ఉద్యోగ మేళా

విశాలాంధ్ర - వినుకొండ : యువత కోసం ఈ నెల 31న వినుకొండలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రకటించారు. ఐదేళ్ల పాటు పరిశ్రమలను చావుదెబ్బ తీసి, జగన్ నిరుద్యోగులను నరకయాతనకు గురి చేశారని వాటన్నింటినీ ఇప్పుడు సరిదిద్దుతున్నామన్నారు. జగన్ ప్రభుత్వ విధానాలు, నిర్వాకంతో నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగిందని అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పననే మొదటి ప్రాధాన్యంగా తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఉద్యోగ మేళాకు సంబంధించిన గోడపత్రికలను గురువారం డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే ఉద్యోగ మేళాలో 25 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ చేసిన నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 99512 14919, 91005 66581, 77029 21219 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. ఐటీ, ఫైనాన్స్, మ్యానుఫ్యాక్చర్, సాఫ్ట్‌వేర్, రిటైల్ రంగాలు చెందిన కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. టెక్ మహీంద్రా, డైకిన్, అప్‌స్టెక్ సొల్యూషన్స్, అమర్‌రాజా, ముత్తూట్ ఫైనాన్స్, హీరో మోటో కార్ప్, హెటిరో, అపెక్స్ సొల్యూషన్స్, మెడ్‌ప్లస్, ఎస్‌బీఐ కార్డు సహా 25 కంపెనీలు హాజరవుతున్నాయన్నారు. ఉదయం 9 గంటలకే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరించిన జీవీ, మక్కెన

కూటమి ప్రభుత్వంపై వైకాపా, జగన్‌వి కారుకూతలు....

మెగా ఉద్యోగ మేళా గోడపత్రిక విడుదల సందర్భంగానే మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షుడు జగన్ రెడ్డి తీరుపై తీవ్రంగా మండిపడ్డారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. ఇచ్చిన హామీ మేరకు 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్ అహర్నిశలు రాష్ట్రాభివృద్ధికి కష్టపడుతున్నారని, అనేక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకు వస్తున్నారని చెప్పారు. వినుకొండ ప్రాంత యువతకు ఎక్కువగా ఉద్యోగాలు రావాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. నిరుద్యోగులకు వైసీపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, జానీ, బత్తుల గోవిందరాజులు, టిఎన్‌ఎస్‌ఎఫ్ నర్రా కిషోర్, ప్రశాంత్, పాల్గొన్నారు.

జీవీ దంపతుల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - విను కొండ : శ్రీ హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వినుకొండ పట్టణంలోని ప్రసిద్ధ గుంటి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం 45 వ హనుమాన్ జన్మోత్సవ వేడుకలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వారి సతీమణి శ్రీమతి లీలావతి తో కలిసి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం జీవి ఆంజనేయులు దంపతులు మొక్కులు చెల్లించుకు న్నారు. విచ్చేసిన అతిథులందరికీ ఆలయ చైర్మన్ గజవల్లి నాగ పవన్ కుమార్ సాదర స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, టిడిపి నాయకులు పి వి సురేష్ బాబు ,గట్టుపల్లి శ్రీనివాస రావు, పువ్వాడ కృష్ణ వార్డ్ కౌన్సిలర్స్ దస్తగిరి షర్మిల పివి సురేష్ బాబు, స్థానిక నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

kotak

1వ అంతస్తు, యూనిట్ నెం.103, పి.పి.ట్రేడ్ సెంటర్, ప్లాట్ నెం.1, నేతాజీ సుభాష్ ప్లేస్, పితంపుర, న్యూఢిల్లీ-110034

వేలం కమ్ అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 9(1) నియమంతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 ("సర్ఫేసి")లోని నియమాల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించిరుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్) (సెక్యూర్డ్ క్రెడిటర్/కెఎంబిఎల్)కు తాకట్టు పెట్టబడిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని, కెఎంబిఎల్ యొక్క అధీకృత అధికారి ద్వారా 04.04.2025న **భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది**, వాటిని మెసర్స్ శ్రీ లక్ష్మీ నరసింహా స్పిన్నింగ్ మిల్స్ (ఇండియా) **ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు మరియు దాని హామీదారుల నుండి 27/09/2024 నాటికి కెఎంబిఎల్‌కు చెల్లించాల్సిన బకాయిలు రూ.4,19,31,435.64/- (రూపాయలు నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల ముప్పై ఒక వేల నాలుగు వందల ముప్పై ఐదు మరియు అరవై నాలుగు పైసలు మాత్రమే)** మరియు 28/09/2024 నుండి అన్ని యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతోసహా ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ రికవరీ కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది" మరియు "అది అక్కడ అలాగే"ప్రాతిపదికన **13-06-2025**న విక్రయించబడుతుంది. రిజర్వ్ ధర, ధరావత్తు, ఆస్తి వివరాలు మరియు వేలం తేదీ వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.

క్ర. సం.	ఆస్తి యొక్క వివరణ	రిజర్వు ధర	ఈఎండి	రుణ భారాలు
1.	గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు పట్టణంలోని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, ప్రస్తుతం మహాలక్ష్మి పురంలోని ఆర్.అగ్రహారంలోని ఏరియా, ఎటుకు రోడ్డు, సర్వే నెం.62/1 మరియు 62/6, మున్సిపల్ డోర్ నెం. 25-18-91, బ్లాక్ నెం.9, అసెస్‌మెంట్ నెం. 1021105820, హెచ్.ఎస్.సి. నెం.11131001042914 ఆస్తి, ఇది ఏసిసి షీటెడ్ ఇల్లు ఈ సరిహద్దుల్లో 2023 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. స్థలం ఏసిసి షీటెడ్ ఇల్లుతో పాటు 9900చ.గ.అ విస్తీర్ణంతో కూడిన ఆస్తి మొత్తం, ఇతర సౌకర్యాలతో పాటు, ఇప్పటికే ఉన్న అన్ని భవనాలు మరియు నిర్మాణాలు మరియు సంబంధిత తనఖా తేదీ నుండి/తర్వాత ఎప్పుడైనా అక్కడ నిర్మించబడే/నిర్మించబడే భవనాలు మరియు నిర్మాణాలు. ఈ క్రింది విధంగా సరిహద్దులు: తూర్పు: 30అ.ల వెడల్పు ఇంటర్నల్ రోడ్డు మరియు కొత్తూరు రాజశేఖర్ రెడ్డి జిన్నింగ్ మిల్లు స్థలం, పడమర: పునూరు నాగిరెడ్డి స్థలం, ఉత్తరం: 30 అ.ల వెడల్పు ఇంటర్నల్ రోడ్డు, దక్షిణం: చౌప్పర్ల సాంబశివరావు విక్రయించిన స్థలం. **తనఖాదారు పేరు:** శ్రీ రాజశేఖర్ రెడ్డి కొత్తూరు.	Rs. 6,51,00,000/-	Rs. 65,10,000/-	Not Known

ఈఎండి డిపాజిట్ మరియు బిడ్ పత్రాల అప్‌లోడ్ కోసం చివరి తేదీ	12/06/2025 సా.4 గంటల వరకు https://kotakbank.auctiontiger.net వద్ద
ఇ-వేలం తేదీ మరియు సమయం	13/06/2025 ఉ.11 గం.లనుండి మ.12:00 గంటల మధ్య ఇ-వేలం చివరి 5 నిమిషాలలోపు బిడ్ వేసిన ప్రతిసారీ వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడుతుంది.
బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం	రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) లేదా దాని గుణిజాలలో.
సైట్ తనిఖీచేయు తేదీ	సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 11 గంటల నుండి సా.04:00 గంటల వరకు ఏదైనా పనిరోజున

నాకు తెలిసినంత వరకు మరియు సమాచారం ప్రకారం, వేలానికి ఉంచిన ఆస్తికి సంబంధించి కోటక్ బ్యాంక్‌కు చట్టబద్ధమైన బకాయిలు, ఆస్తి బకాయిలు, భూమి ఆదాయం లేదా ఏదైనా ఇతర బకాయిలగురించి తెలియదు. ఆస్తి పన్నులు, భూమి ఆదాయం బకాయిలు, మునిసిపల్ పన్నుల ఛార్జీలు /బకాయిలు, విద్యుత్‌బకాయిలు మొ॥నవి అన్నిచట్టబద్ధమైన బకాయిలను విజయవంతమైన బిడ్డర్/కాబోయే కొనుగోలుదారు(లు) నిర్ధారించి భరించాలి.
తనఖాపెట్టిన ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే", "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఎక్కడ ఉందో అలాగే" ఆధారంగా వేలం వేయాలి.
పైన పేర్కొన్న సెక్యూర్డ్‌ఆస్తులకు సంబంధించిన వివరాలు దిగువ సంతకందారు వద్ద అందుబాటులో ఉన్న సమాచారం మరియు రికార్డులలో అత్యుత్తమంగా పేర్కొనబడ్డాయి, అయితే పేర్కొన్న వివరాలలో ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా మినహాయింపుకు వారు బాధ్యత వహించరు.

ముఖ్యమైన నిబంధనలు & షరతులు:

1) అమ్మకపు నియమ& నిబంధనలు వెబ్‌సైట్/పోర్టల్: https://kotakbank.auctiontiger.net లేదా https://www.kotak.com/en/bank-auctions.htmlలో అందుబాటులో ఉన్నాయి, 2) వేలం 13/06/2025న ఉ.11:00 నుండి మ.12:00 వరకు https://kotakbank.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా "ఆన్ లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే నిర్వహించబడుతుంది, ఒక్కొక్కటి 5 నిమిషాల వ్యవధిఅపరిమిత పొడిగింపులతో. వేలానికి ఉంచిన ఆస్తి భౌతిక స్వాధీనం కింద ఉంది. 3) మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్-వేలం టైగర్ బి-704, వాల్ స్ట్రీట్-2, ఓరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ కాలేజ్ దగ్గర, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006 గుజరాత్ (ఇండియా) ఫోన్ నెం.రామ్ శర్మ -8000023297 మరియు ఈ-మెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net & support@auctiontiger.net ద్వారా సంప్రదించవచ్చు. 4) వేలం వివరాల కోసం ఉద్దేశించిన బిడ్డర్లు కోటక్‌బ్యాంక్ వెబ్‌సైట్:-https://www.kotak.com/en/ bankauctions.html ని సందర్శించవచ్చు. 5) వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, బిడ్డర్లు https:// https://kotakbank.auc tiontiger.net పోర్టల్‌ను సందర్శించాలని సూచించారు మరియు పేర్కొన్న నిబంధనలు మరియు షరతులు బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనే బిడ్డర్లకు వర్తిస్తాయి. ఇంకా, బిడ్‌ను 12/06/2025న లేదా అంతకు ముందు https://kotakbank.auctiontiger.net పోర్టల్‌లో కెవైసి పత్రాలతో పాటు ఆన్‌లైన్‌లో నింపిసమర్పించాలి మరియు దాని కాపీని singh.prabhjot@kotak.comకు మరియు ashwin.sharma@kotak.com, 'మెయిల్ ద్వారా పంపాలి. 6) పైన పేర్కొన్న సంప్రదింపు నంబర్లలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్) నుండి కాబోయే బిడ్డర్లు ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చు. 7) ధరావత్తు (ఈఎండి)ను RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఖాతా నెం. 8411307138, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్. ఇ-వేలం, మలాడ్ (తూర్పు) బ్రాంచ్, ముంబై, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: KKBK0000646 క్రెడిట్‌కు 12/06/2025న లేదా అంతకు ముందు సా.4:00 గంటల వరకు జమ చేయాలి. ఈఎండి మొత్తాన్ని జమ చేయకుండా సమర్పించిన ఏదైనా బిడ్ స్వయంచాలకంగా తిరస్కరించబడుతుంది. ప్రతిపాదిత బిడ్డర్ జమ చేసిన ఈఎండికి ఎటువంటి వడ్డీని పొందరు. 8) సమర్పించాల్సిన బిడ్ ధర రిజర్వ్ ధర కంటే తక్కువగా ఉండకూడదు మరియు బిడ్డింగ్ ప్రక్రియ సమయంలో, బిడ్లు సమర్పించిన బిడ్డర్లు తమ తదుపరి ఆఫర్లను రూ.1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) గుణిజాలలో మెరుగుపరచుకోవాలి. ,'
9) విజయవంతమైన బిడ్డర్ అత్యధిక బిడ్ మొత్తంలో 25% (చెల్లించిన ఈఎండి మొత్తాన్ని కలిపి) ఇ-వేలం అమ్మకపు ప్రక్రియ ముగిసిన వెంటనే లేదా వేలం రోజున వ్యాపార గంటలు ముగిసినట్లయితే తదుపరి పని దినంలో, పైన పేర్కొన్న నిబంధన 5లో నిర్దేశించిన రీతిలో డిపాజిట్ చేయాలి. అత్యధిక బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకాన్ని ఆమోదించిన / ధృవీకరించిన తేదీ నుండి 15 రోజులలోపు లేదా అంగీకరించిన సమయ వ్యవధిలోపు డిపాజిట్ చేయాలి. 10) పైన పేర్కొన్న విధంగా నిర్ణీత వ్యవధిలోపు మొత్తం అమ్మకపు పరిహారాన్ని అందుకున్న తర్వాత, అధీకృత అధికారి అమ్మకపు ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తారు మరియు అమ్మకం పూర్తవుతుంది, ఆ తర్వాత కోటక్ బ్యాంక్ ఎటువంటి క్లెయిమ్‌లను స్వీకరించదు. 11) ముందస్తు నోటీసు లేకుండా ఏదైనా బిడ్‌ను అంగీకరించే వ్యక్తి తిరస్కరించడానికి లేదా అమ్మకాన్ని వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి/ అమ్మకం యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి మరియు దానికి ఏదైనా కారణాన్ని పేర్కొనడానికి అధీకృత అధికారికి పూర్తి హక్కు మరియు విచక్షణ ఉంటుంది. 12) విజయవంతమైన బిడ్డర్ /కొనుగోలుదారు పేరు మీద యాజమాన్యాన్ని బదిలీ చేయడానికి చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ, పన్నులు మొదలైన అన్ని ఛార్జీలు/బకాయిలను కొనుగోలుదారు భరించాలి.13) విఫలమైన బిడ్డర్లకు కోటక్ బ్యాంక్ ఏడు పని దినాలలోపు ఈఎండి మొత్తాన్ని తిరిగి ఇవ్వాలి. , 14) ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 194-ఏప్రకారం, వర్తించే రేటు ప్రకారం మొత్తం అమ్మకపు పరిగణనపై పన్ను చెల్లించబడుతుంది మరియు వేలానికి ఉంచిన ఆస్తి యొక్క తనఖాదారు మరియు యజమాని అయిన కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్‌కు అనుకూలంగా టిడిఎస్‌సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది.

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నియమం 9 (1) కింద చట్టబద్ధమైన నోటీసు

ప్రధాన రుణగ్రహీత / హామీదారు / తనఖాదారు వేలం తేదీకి ముందు వర్తించే వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడుతున్నారు, అలాచేయకపోతే ఆస్తి వేలం వేయబడుతుంది/అమ్మబడుతుంది మరియు ఏదైనా బకాయి ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందబడుతుంది మరియు ఈ నోటీసును పైన పేర్కొన్న రుణగ్రహీత / హామీదారు మరియు తనఖాదారునికి అమ్మకపు నోటీసుగా కూడా పరిగణిస్తారు. ఆస్తికి సంబంధించిన ఏవైనా ఇతర వివరాల కోసం దయచేసి శ్రీ మొహమ్మద్ హబీబుద్దీన్-8886178606/ శ్రీ అశ్విన్ శర్మ-865576 2148/ శ్రీ ప్రభ్జోత్ సింగ్-8860603853ని సంప్రదించండి.
ఇ-వేలం తేదీకి ముందు బకాయిలు పూర్తిగా చెల్లించకపోతే వేలం కొనసాగుతుందని రుణగ్రహీత / హామీదారులకు ఇది నోటీసు కూడాగా ఉంటుంది.
దయచేసి గమనించండి, ఇంగ్లీషులో ప్రచురించబడిన వేలం నోటీసులకు మరియు ఇతర స్థానిక భాషలలో ప్రచురించబడిన వేలం నోటీసులకు మధ్య ఏదైనా వ్యత్యాసం/అస్థిరత ఉంటే, ఇంగ్లీషులో ప్రచురించబడిన నోటీసులోని విషయాలే చెల్లుతాయి.

తేదీ: 23 మే, 2025, ప్రదేశం: గుంటూరు **సం/- (అధీకృత అధికారి), కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఏటుకూరులో శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం వైభోగంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తులసి సంస్థల అధినేత తులసి రామచంద్ర ప్రభు కుటుంబ సమేతంగా హాజరై విశేష ద్రవ్యాలతో శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య ఆధ్వర్యంలో మేళతాళాలతో, కోలాటం మాస్టర్ నాగం రేణుకాదేవి అండ్ టీం కోలాటం, నృత్యాలతో ఉత్సవాలు జరిపారు. కర్రసాము గురువులు జిడుగు సుబ్బారావు, వర్మ, వెంకటల ఆధ్వర్యంలో 60 మంది కర్రసాము కళాకారులతో అదరహో అని అనిపించేలా కర్రసాము విన్యాసాలు చేసారు. ఈ ప్రదర్శనలు వీక్షకులకు కనుల విందు చేసాయి. స్వామి వారి సన్నిధిలో 15 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని తులసి రామచంద్ర ప్రభు ప్రారంభించారు. కర్రసాము ప్రదర్శన అనంతరం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. గత నెల రోజుల నుంచి స్థానిక కార్పోరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ, వాసుల ఆధ్వర్యంలో కర్రసాము, కోలాటాల బృందాలుకు కావలసిన ఏర్పాట్లు చేసారు. గత 18 సంవత్సరాలుగా ఈ హనుమాన్ జయంతి వేడుకలకు సహకరిస్తున్న తులసి రామచంద్ర ప్రభును కమిటీ వారు శాలువాతో సత్కరించారు.

29న పాస్టర్ ప్రవీణ్ సంస్మరణ సభ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అంతర్జాతీయ సువర్తికుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభను ఎస్సీ ఎస్టీ బీసీ క్రైస్తవ, ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో క్రైస్తవ సేవా సంఘం జేఏసీ ఈనెల 29వ తేదీన సాయంత్రం 5 గంటలకు స్థానిక లాడ్జి సెంటర్ సమీపంలోని ఎల్ఈఎం స్కూలు ఆవరణం నందు నిర్వహిస్తున్నట్లు క్రైస్తవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల రాజు తెలిపారు. గురువారం స్థానిక అరండల్ పేటలోని చర్చిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంస్మరణ సభ ఎలాంటి రాజకీయ వేదికతో కూడినది కాదని, దైవజనులు, సేవకులు దివంగతులు పగడాల ప్రవీణ్ మరణాన్ని స్మరించుకుంటూ చేసే సంస్మరణ సభ మాత్రమేనని, అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతి క్రైస్తవ లోకానికి తీరనిలోటని, క్రైస్తవులకు రక్షణ కల్పించాలని కోరుతూ క్రైస్తవ సమాజం ఐక్యతతో ముందుకు సాగేందుకు ఈ సంస్మరణ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని క్రైస్తవ సంఘాల సేవకులు, సహవాస సంఘాలు, దళిత ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు, ముస్లిం మైనార్టీ సంఘాల ఐక్యతతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. క్రైస్తవ లోకం ఒక మంచి దైవ సేవకుడిని కోల్పోయిందని, ఆయన మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటని సంస్మరణ సభకు పెద్ద ఎత్తున హాజరై ప్రవీణ్ పగడాలకు నివాళులర్పించాలని మల్లెల రాజు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. త్వరలో గుంటూరులో పాస్టర్ ప్రవీణ్ ఫౌండేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు వివిధ సంఘాల నాయకులు స్టాలిన్ బాబు, ప్రేమరాజు, జయసుధ, శ్యాంప్రసాద్, విల్సన్, పాల్ మనోహర్, ఆనంద పాల్, బుస్సా రత్న ప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Sandip Sapariya (Old Name), S/o. Maganbhai Sapariya, residing at # 12-465/4/1/9/TF 401, Anurag Arcade, Ashram Road, Revenue Ward No. 12, Tadepalle, Guntur Dist., A.P.-522501. I have changed my name to SANDIP M SAPARIYA (New Name). Hence forth I will be known as SANDIP M SAPARIYA

CHANGE OF NAME

PAMBA STALIN, S/o. Yesuratnam, R/o. D.No.9-382/4, Tadepalli, Tadepalli Mandal, Guntur District, A.P. do hereby solemnly and sincerely affirm and state That for and on behalf of my son self wholly renounce/relinquish and abandon the use of my son former name of **PAMBA JOSEPH** and in place thereof I do hereby assume from this date the name **PAMBA GOWTHAM** and so that I and my son neighbor and remoter issue any hereafter he called, known and distinguished not by my son former name **PAMBA JOSEPH** assumed name of **PAMBA GOWTHAM**.

ఇస్కఫ్ నాయకుడు సుకుమారన్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-తెనాలి : భారత సాంస్కృతిక సహకార స్నేహసంఘం (ఇస్కఫ్) రాష్ట్ర అధ్యక్ష వర్గీయులు జాతీయ కార్యదర్శి టి.ఎస్.సుకుమారన్ మృతి పట్ల గుంటూరు జిల్లా ఇస్కఫ్, తెనాలి ప్రాంతీయ ఇస్కఫ్లు వేర్వేరు ప్రకటనలో తమ ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. సీపీఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, పరుచూరి వెంకటేశ్వరరావు, ఇస్కఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బొల్లిముంత కృష్ణ, శ్రీదేవి, బెజ్జంకి నాగమణి, తెనాలి నియోజకవర్గ ఇస్కఫ్ నాయకులు బాలస్వామి, అనూరాధ, వీణ, నారాయణరావు, అంబటి సీతారామయ్య, వెనిగళ్ళ ప్రసాద్ (శివాజీప్రెస్) వెంకటేశ్వరరావు, బొల్లిముంత గోపీకృష్ణ ఇస్కఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు భావిరెడ్డి ప్రభాకరరావు, కార్యదర్శి గరికపాటి నరేంద్రకుమార్, నాగరాజు, అద్దంకి రత్తయ్య, కొరారు గంగయ్యలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

పాలువాయి సీపీఐ శాఖ సెక్రెటరీగా ముల్లా పాపయ్య

విశాలాంధ్ర-రెంటచింతల: పాలువాయి గ్రామ సీపీఐ శాఖ సమావేశాన్ని కార్యదర్శి కేతావత్ రంగనాయకులు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటలతోనే ఎన్నో సమస్యలకు పరిష్కారాలు సాధించామని తెలిపారు. సీపీఐ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూనే వుంటుందని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ, సభ్యత్వ నమోదు పెరిగే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. అనంతరం పాలువాయి శాఖ సెక్రెటరీగా ముల్లా పాపయ్య, జాయింట్ సెక్రెటరీగా గొడుగు పూర్ణచంద్ర రావు, 7 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. 20 మంది సభ్యత్వ నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లింగంపల్లి రామారావు, గంగనబోయిన హుస్సేన్, గొడుగు కోటేశ్వరమ్మ, తాళ్ల రమణ, గంగనబోయిన చిన్న హుస్సేన్, గొడుగు అదెమ్మ, నాగెండ్ల పిచ్చయ్య పాల్గొన్నారు.

పీతల సుజాత బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్టీఆర్ సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ (మహిళా ప్రాంగణం) లోని ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ కార్యాలయంలో రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్గా పీతల సుజాత రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో గురువారం పదవి స్వీకారం చేశారు. తొలుత మహిళా ప్రాంగణం ఆవరణలోని మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ గా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరికి హృదయ పూర్వకంగా నమస్కారాలు, ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత ను రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మజ, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ రమణశ్రీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి విజయలక్ష్మి, కృష్ణా జిల్లా మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ జుబేదా పర్వీన్, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : యోగా ప్రతిఒక్కరి జీవితంలో భాగం కావాలని, మెరుగైన జీవనానికి దోహదపడుతుందని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అన్నారు. కలెక్టరేట్లోని మినీ శంకరన్ హాల్లో జూన్ 21 వరకు జరగనున్న యోగాంధ్ర 2025 క్యాంపైన్ అమలుపై తీసుకోవాల్సిన చర్యలు గురించి జీఎంసీ కమీషనర్ పులి శ్రీనివాసులు, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ఎస్కే ఖాజావలితో కలసి ఎంపీడీఓలు, తహశీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, మండల గ్రామ స్థాయి అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 21వ తేదిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం వేదికగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యే యోగా దినోత్సవానికి 5 లక్షల మందికి తగ్గకుండా గిన్నీస్ రికార్డ్ సాధించేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. జిల్లాలో మాస్టర్ ట్రైనర్స్ను ఏర్పాటు చేసి వారి ద్వారా మండల గ్రామ స్థాయిలో యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. మాస్టర్ ట్రైనర్లు, యోగా గురువులు, వైజాగ్ వెళ్ళటానికి ఆసక్తి కలిగిన వారు వెబ్సైట్లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే సచివాలయ కార్యదర్శుల ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి, జడ్పీ సీఈఓ జ్యోతి బసు, డ్వామా, డీఆర్డీఏ, హౌసింగ్ పీడీలు శంకర్, విజయలక్ష్మీ, ప్రసాద్, డీపీఓ నాగసాయి కుమార్, ఎస్ఈ పంచాయతీ రాజ్ గుర్రం బ్రహ్మయ్య, డీఎస్డబ్ల్యూఎస్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, ఉపాధి కల్పన అధికారి దుర్గా బాయి, సీపీఓ శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకుందాం..

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వార్డుల వారీగా సమగ్ర పారిశుధ్య పనులను మెగా క్లీన్ ద్వారా చేపట్టి నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకుందామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. స్థానిక 9, 10వ వార్డుల్లోని సుద్దపల్లి డొంక, యాదవుల బజార్, అలీ నగర్, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహ్మద్ నసీర్తో కలిసి పర్యటించి మెగా క్లీన్ కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వార్డ్ స్వచ్ఛ వార్డుగా తీర్చిదిద్దుకోవడానికే మెగా క్లీన్ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రధానంగా శివారు ప్రాంతాల్లో పారిశుధ్యం, డ్రైనేజి, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. వారంలో 2 వార్డులను ఎంపిక చేసుకొని మెగా క్లీన్ చేయడం జరుగుతుందన్నారు. స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా మణి హోటల్ సెంటర్ నుంచి బాలాజీ నగర్ రోడ్ను మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగులకు విస్తరణ చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, మేయర్, శాసనసభ్యుల సూచనల మేరకు నగరంలో ఒక్కో వార్డును ప్రత్యేకంగా మోడల్ వార్డుగా చేపట్టడానికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. నగర ప్రజలు కూడా డ్రైన్లపై ర్యాంప్లు, స్టెప్స్ నిర్మాణం చేసి మురుగుపారుదలకు అడ్డంకులు కల్గిస్తున్నారని, వాటిని వారే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జీఎంసీ సిబ్బందే తొలగిస్తారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన పారిశుధ్యాన్ని అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సీఎంఓహెచ్ డాక్టర్ అమృతం, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ సుందర్రామిరెడ్డి, కార్పొరేటర్లు యల్లావుల అశోక్, ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, సంకూరి శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

25న జిల్లా టీడీపీ మహానాడు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఈ నెల 25వ తేదీన సాయంత్రం 5 గంటలకు గుంటూరు జిల్లా స్థాయిలో మహానాడుని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిస్తారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా టిడిపి కార్యాలయంలోశ్రావణ్ కుమార్ అధ్యక్షతన జిల్లా మహానాడు సన్నాహక సమావేశం జరిగింది. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు మూల స్తంభాలని, దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీకి ఉందన్నారు. గత ఐదేళ్లు మన జిల్లాలో వైసీపీ అరాచక పాలనకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఎన్నో పోరాటాలు, ధర్నాలు చేసారన్నారు. ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ దాసరి రాజా మాష్టారు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల ఇమ్మానుయేల్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, మానుకొండ శివప్రసాద్, వడ్రాణం హరిబాబు, దామినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి అనారోగ్య ప్రపంచానికి ఏకైక విరుగుడు 'యోగా'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సకల ఆరోగ్య ప్రధాయినిగా అవతరించి విశ్వజనావళి చేత ఆమోదించిన ఆధ్యాత్మిక, ఆరోగ్య వ్యాయామ ప్రక్రియ యోగాను అనుసరించడమే నేటి అస్తవ్యస్త, అనారోగ్య ప్రపంచానికి ఏకైక విరుగుడని ప్రముఖ యోగా చార్యులు ప్రొఫెసర్ గుంటుపల్లి సాంబశివరావు అన్నారు. గురువారం అవగాహన సంస్థ కార్యాలయంలో 'యోగాతో ఆరోగ్యం, ఆనందం' అన్న అంశంపై సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సాంబశివరావు మాట్లాడుతూ శారీరక, మానసిక దృఢత్వానికి పటిష్టమైన ఆరోగ్య ప్రక్రియ యోగా అని, భక్తి, కర్మ, రాజయోగాలతో పాటు అనేక యోగా ప్రక్రియలు రోగాలను నయం చేయడంతో పాటు మానసిక వికాసానికి, ప్రశాంత జీవన విధానానికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ఔషధాలతో శరీర అవయవాలను చిన్నాభిన్నం చేసుకోవడం కంటే యోగాభ్యాసాన్ని అనుసరించడమే వాంఛనీయమని పేర్కొన్నారు. గుండెపోటు, ఆస్తమా చక్కెర లాంటి వ్యాధులకు యోగా ఒక ఉపశమనాస్త్రంగా పని చేస్తుందన్నారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా యోగా ఒక సంజీవిని లాంటిదని ఆధునిక వైద్యశాస్త్రమే అంగీకరించిందని తెలిపారు. ప్రముఖ యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ జూన్ 21న 'అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అందరూ ఘనంగా జరుపుకునేలా ఈ నెల యోగాపై ప్రచారం నిర్వహించటానికి అందరూ సిద్ధపడాలన్నారు. యోగా శిక్షకులు ఎన్.సదాశివమ్, కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అన్న క్యాంటిన్ను ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావుతో కలిసి గురువారం పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో ఏర్పాటుచేసిన భోజన సదుపాయాలను రుచి చూసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్నా క్యాంటీన్లో ఆహారం తీసుకుంటున్న పలువురు ప్రజలను పలకరించి అన్న క్యాంటీన్ వసతుల గురించి, ఆహారం నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనూరే, రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, మండల రెవెన్యూ అధికారి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ భవన్లో ఆన్లైన్ నమోదు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు సంబంధించి ఆన్లైన్ ప్రాసెస్ మొదలైన దృష్ట్యా జిల్లాలోని ఉపాధ్యాయుల సౌకర్యార్థం ఎస్టీయూ భవన్ గుంటూరులో ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు, ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉపాధ్యాయులకు సంబంధించి పదోన్నతులు, రేషనలైజేషన్, బదిలీలు తదితర సమస్యలకు పరిష్కారం అందజేయడానికి విషయ నిపుణులు అందుబాటులో ఉండి ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా ముందుకు తీసుకువెళ్ళుటకు కృషి చేస్తారన్నారు. సీనియర్ నాయకులు, సాంకేతిక నిపుణులు వై.శ్యాంబాబు, జె.వెంకటేశ్వరరావు, యు.మహంకాలరావులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఎస్టీయూ భవన్లో ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీలకు సంబంధించి ఆన్లైన్ సేవలు అందించుటకు అందుబాటులో ఉంటారని, ఉపాధ్యాయులు తగిన సమాచారంతో హాజరై ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చలో విజయవాడ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లి : జూన్ 5వ తేదీన రాష్ట్ర ఉద్యోగుల సంఘం నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా పిలుపునిచ్చారు. గురువారం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. అనంతరం చలో విజయవాడ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా మాట్లాడుతూ ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే సంఘానికి తమ మద్దతు తెలపాలని కోరారు. జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, మంగళగిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు మురళి, కార్యదర్శి మాధవరావు, ఉపాధ్యక్షులు సుభాషిణి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పిడుగురాళ్ల ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం జరగనున్నట్లు డిపో మేనేజర్ బి.కోటేశ్వరనాయక్ తెలిపారు. డిపోలో ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డయల్ డీఎం కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో పరిధిలోని గ్రామాలకు తిరుగుతున్న బస్సు సర్వీసులపై ఉన్న సమస్యలు, సలహాలు సూచనలు అందివ్వాలని డీఎం కోరారు. 9959225430 ను సంప్రదించాలని ఆయన కోరారు.

నగరంలో దేవి శ్రేష్ఠ గోల్డ్ & డైమండ్స్ షోరూమ్ ప్రారంభం



విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట: వజ్రాభరణ లతో దేవి శ్రేష్ఠ గోల్డ్ & డైమండ్స్ తన నూతన షోరూమ్ ను హరిహర వీర మల్లు చిత్ర హీరోయిన్ నిధి అగర్వాల్ లాంచనంగా ప్రారంభించారు. కొనుగోలు దారుల మనసుకు నచ్చే విధంగా నాణ్యత గల వజ్ర భరణాలు దేవి శ్రేష్ఠ గోల్డ్ & డైమండ్స్ నందు లభిస్తాయని నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిధి అగర్వాల్ కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరిహర వీరమల్లు చిత్ర కథానాయకురాలు నిధి అగర్వాల్ నగరంలో సందడి చేశారు.విజయవాడ జైహింద్ కాంప్లెక్స్ నందు నూతనంగా ఏర్పాటైన దేవి శ్రేష్ఠ గోల్డ్ & డైమండ్స్ షోరూమ్ ను దేవి శ్రేష్ఠ గోల్డ్ & ఫైనాన్స్ డైమండ్స్ నిర్వాహకులు వంకదారు జగదీష్, వంకదారు సుధాకర్, బోడ్డు మురళీ కృష్ణ, మదుపల్లి అనీష్, టీడీపీ యువ నాయకులు బోండా రవితేజ తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం హీరోయిన్ నిధి అగర్వాల్ షోరూమ్ ను సందర్శించి, తనకు నచ్చిన వజ్ర భరణాలను ధరించారు. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ మాట్లాడుతూ...ఆభరణం అందాన్ని మరింత పెంచుతుందనీ,ఇప్పుడు ప్రతి ఒక్కరు ఆభరణాలను తమకు కావాల్సిన డిజైన్ లో చేయించుకుంటున్నారనీ అన్నారు. డైమండ్ వినియోగం చాలా పెరిగిందనీ,కొనుగోలు దారుల ఆలోచనలకు అనుగుణంగా విభిన్నమైన డిజైన్స్ ను దేవి శ్రేష్ఠ గోల్డెన్ డైమండ్స్ వారు అందిస్తుందన్నారనీ చెప్పారు . ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో హరిహర వీరమల్లు చిత్రంలో నటించడం ఆనందంగా ఉన్నదన్నారు.రాబోయే కాలంలో మరిన్ని చిత్రాలలో నటిస్తున్నట్లు,, తనను ఇంతగా ఆదరిస్తున్న ప్రేక్షకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం టీడీపీ యువ నాయకులు బోండా రవితేజ మాట్లాడుతూ విజయవాడ నగరం బంగారు వ్యాపారానికి పెట్టింది పేరు అని,నగరంలో అధునాతన మోడల్స్ తో దేవి శ్రేష్ఠ గోల్డ్ & డైమండ్స్ ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు.అందరికీ అందుబాటు ధరల్లో నాణ్యమైన బంగారు వజ్ర ఆభరణాలను దేవీ శ్రేష్ఠ గోల్డ్ డైమండ్స్ వారు అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం దేవి శ్రేష్ఠ గోల్డ్ & డైమండ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ... విభిన్నమైన డిజైన్స్ తో దేవి శ్రేష్ఠ గోల్డ్ & డైమండ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నమ్మకానికి పెట్టింది దేవి శ్రేష్ఠ గోల్డ్ & డైమండ్స్ పెట్టింది పేరు అన్నారు..47,000 రూపాయల ప్రారంభ ధర అని చెప్పారు.నగర ప్రజలకు తమ కొత్త కొత్త డిజైన్లను చేరువ చేసేందుకు ఎపుడు ముందు ఉంటామని అన్నారు. కొనుగోలు దారుల ఆలోచనలకు అనుగుణంగా ఆభరణాలను విభిన్నమైన డిజైన్స్ తో అందించడం దేవి శ్రేష్ఠ గోల్డెన్ డైమండ్స్ ప్రత్యేకతని, బంగారు వజ్రాభరణ ప్రియులు, నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మెగా సమ్మర్ సెలబ్రేషన్ ప్రకటించిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర-గుంటూరు: ఈ సీజన్ కోసం తమ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ను టొయోటా ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుంది. కొత్త కారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసింగ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం లేదా వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం, ఆకర్షణీయమైన డీల్‌ను పొందటం దీనితో సాధ్యమవుతుంది. మెగా సమ్మర్ సెలబ్రేషన్ లో భాగంగా తమ కస్టమర్-ఫస్ట్ సిద్ధాంతానికి కట్టుబడి, వేసవి నెలల్లో కొత్త టొయోటా కార్లు, టొయోటా కార్ సర్వీస్, ఉపయోగించిన కార్ల కొనుగోలుపై కస్టమర్‌లకు విలువను అందించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణలలో టయోటా యొక్క అధీకృత డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంది.

పిసిఓఎస్‌తో ఇబ్బందిపడేవారికి అనువైన అల్పాహారాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఓఎస్) కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మహిళలను ఇది అధికంగా ప్రభావితం చేస్తుంది. పిసిఓఎస్ తో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడటంతో పాటుగా మొత్తం ఆరోగ్యం, జీవక్రియ, బరువును ప్రభావితం చేస్తుంది. పిసిఓఎస్ బారిన పడినవారు తమ జీవనశైలి మార్పులు చేసుకోవటం ముఖ్యమైనప్పటికీ, తాము తీసుకునే ఆహారానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. పోషకాలతో నిండిన ఆహారం ఆరోగ్యాన్ని తెస్తుంది. ఆ తరహా ఆహారంలో బాదం ఒకటి. ఇవి రోజంతటికీ అవసరమైన శక్తిని అందిస్తాయి. న్యూఢిల్లీలోని మ్యాక్స్ హెల్త్‌కేర్ యొక్క రీజినల్ హెడ్ రితికా సమద్దర్, పిసిఓఎస్ బారినపడిన వారికి అనువైన, మరీ ముఖ్యంగా ఉదయం పూట సులభమైన, ఆరోగ్యకరమైన అల్పాహార ఎంపికలను సిఫార్సు చేస్తున్నారు. బాదం, ఓట్ మిల్క్ బ్రేక్‌ఫాస్ట్ స్మూతీ, క్వినోవా ఉప్మా, బాదంపప్పు పిండి పాన్ కేక్, ఆరోగ్యకరమైన మూంగ్ దాల్ చిల్లా, టాపింగ్స్‌తో హోల్ వీట్ టోస్ట్ లు పిసిఓఎస్ తో ఇబ్బందిపడేవారికి అనువైన అల్పాహారాలుగా పేర్కొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, కావున ప్రతి ఒక్కరి దినచర్యలో యోగాను భాగస్వామ్యం చేయాలని ఎస్ కే పి వి హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి నారాయణ రావు చెప్పారు. నగరంలోని కేబీఎన్ కళాశాలలో వ్యాయామ విభాగం, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణ యూనివర్సిటీ పిలుపుమేరకు నాలుగు రోజులు పాటు నిర్వహించే యోగ పై అవగాహన కార్యక్రమాలను గురువారం ప్రారంభించారు. తొలి రోజు అయిన గురువారం కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఆయాలచే (క్లాస్-4 ఉద్యోగులు) వ్యాయామ విభాగాధిపతి డి హేమచంద్రరావు యోగాసనాలు సాధన చేయించారు. కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతిరోజు యోగాసనాలు సాధన చేయటం ద్వారా శారీరిక, మానసికొల్లాసం కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పి. ఎల్. రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం. సాంబశివరావు, డి. పవన్ కుమార్, ఎం. శాంతి బాబు, ఎం. గౌతమీ దేవి తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : జూన్ 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సిబ్బంది యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ యోగా సాధన వలన మనసుతో పాటు శరీరం అనుసంధానం కావటం వలన సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చని ఆయన అన్నారు. స్థానిక యోగ గురువు సాయి మున్సిపల్ సిబ్బందితో గంటపాటు యోగాసనాలు చేయించారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హనుమజ్జయంతి పర్వదిన సందర్భంగా ఎల్ ఐ జి 1, ఉడా కాలనీలోని ఆంజనేయ స్వామి మందిరంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధగా పూజలు ఆచరించారు. ఆలయ పూజారి నాగరాజు హనుమాన్ జయంతి ప్రాశస్త్యతను వివరించి భక్తులచే పూజలు చేయించారు. మందిరంలో కల సాయిబాబా, గణపతి, నాగేంద్ర స్వామి విగ్రహాలకు పూజలు నిర్వహించారు.లోకకళ్యాణార్థం, ప్రపంచశాంతి ని కాంక్షిస్తూ ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి నిర్వహించనున్నట్లు కన్వీనర్ చామర్తి వెంకట సుబ్బయ్య తెలిపారు. కమిటీ సభ్యులు భక్తులకు చక్కటి సౌకర్యాలు కల్పించారు. ఎక్స్ రే సంస్థ సభ్యులు బోడి ఆంజనేయ రాజు, డాక్టర్ బ్రహ్మదేశం వసంత్ కుమార్ అతిథులను కండువాకప్పి స్వాగతించారు. పూజ అనంతరం పులిహోర, చక్కర పొంగలి, వడ, గారెలతో ప్రసాదం భక్తులకు అందజేశారు. . ఈ జయంతి వేడుకల్లో కమిటీ సభ్యులు చంద్రాల శివరామకృష్ణ, పిడూరి సుధాకర్ రావు, వి రవి ప్రసాద్, ఎవెల్ రామయ్య, జి రామ కోటేశ్వర రావు, జి నారాయణ రావు, ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోసూరులో ముగిసిన హనుమాన్ చాలీసా

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం కోసూరు గ్రామంలో గత నెల 8వ తారీఖు నుంచి 45 రోజులుగా కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పఠనం గురువారం నిర్వహించిన హనుమత్జయంతివేడుకలతో ముగిశాయి. గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలోని ఆంజనేయస్వామి ఉపాలయంలో గత45రోజులుగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకుప్రతిరోజు ఐదు గంటలపాటుగ్రామంలోని మహిళలు 100 మందికి పైగా 108 సార్లు హనుమాన్ చాలీసాపఠనం కొనసాగించారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు.

విశాలాంధ్ర -కూచిపూడి : మొవ్వ మండలంలో గురువారం హనుమత్ జయంతి వేడుకలు నిర్వహించారు. కూచి పూడిలో రథశాలపైనగల క్షేత్రపాలకుడు శ్రీ వీరాంజనేయ స్వామికి స్నపన, క్షీరాభిషేకం, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నివిద్యార్థులైన సోమయాజుల అనంతరామ శర్మ పర్యవేక్షణలో,నిరఘాటం రామచంద్ర కార్తికేయ శర్మ, పసుమర్తిసుబ్రహ్మణ్యశర్మలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ బాల త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలోని దాసాంజనేయ స్వామికి అర్చకుడు పెనుమూడి పూర్ణచంద్రశర్మ అభిషేకం,అలంకారం నిర్వహించగా కూచిపూడి పెదపూడి గ్రామాలలోని పలువురు మహిళల హనుమాన్ చాలీసా పారాయణ నడుమ తమలపాకులు, మామిడిపండ్లతో పూజలు చేశారు.

విశాలాంధ్ర

నగరాలకు ఎంపీ సముచిత గౌరవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని నగరాలకు ఎంపీ సముచిత గౌరవం ఇచ్చారని నగరాల సాధికార సమితి కన్వీనర్ మరుపిళ్ళా తిరుమలేష్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం, మరియు పార్లమెంట్ నియోజకవర్గం పరిది లో జరిగిన మినీ మహానాడు లో గౌరవ" పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో నగరాల సామాజిక వర్గానికి చెందినటువంటిమాజీ శాసనసభ్యులు శ్రీ సర్దార్ మరుపిళ్ళా చిట్టి గారు విజయా పాల ఫ్యాక్టరీ నిర్మాణానికి గాను తన సొంత స్థలాన్ని కేటాయించి పాల ఫ్యాక్టరీ నిర్మాణాం లో తన పూర్తి సహకారం అందించి భావి తరాల అవసరాల దృష్ట్యా ఈ పాల ఫ్యాక్టరీ స్థాపించుటకు గాను పెద్ద మనసుతో తన సహాయం అందించి ఈ రోజు విజయా పాల డైరీ సంస్థ దినదినాభివృద్ధి చెందుటకు ముఖ్య భూమిక పోషించిన సర్దార్ శ్రీ మరుపిళ్ళా చిట్టీ గారి విగ్రహం స్థాపించుటకు మినీ మహానాడు కేంద్రంగా తీర్మానం చేసి, తన వంతు కృషి ని అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పశ్చిమ నియోజకవర్గం లో కూటమి విజయం లో కీలక పాత్ర పోషించిన పశ్చిమ నియోజకవర్గం పార్టీ శ్రేణులకు గాను అత్యధిక సంఖ్యలో నామినేటెడ్, మరియు పార్టీ లో ను పదవులు అత్యధికంగా కల్పిస్తానని ప్రకటించడం కూడా జరిగింది. మినీ మహానాడు వేదికగా%వీ% గారు చేసిన తీర్మానానికి గాను విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 51 డివిజన్ కార్యాలయం నందు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి %వీజూ% కేశినేని శివనాథ్ చిన్ని గారికి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర %ఙూ% నగరాల సాధికార సమితి కన్వీనర్ మరుపిళ్ళా తిరుమలేష్, %చీ=% జిల్లా ఉపాధ్యక్షులు సుఖాసీ కిరణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయిసుధాకర్,51 వ డివిజన్ మాజీ అధ్యక్షులు ఈది నాగేశ్వరావు, అలాగే తెలుగు యువత నాయకులు పైలా సతీష్, రాళ్ళపూడి మాధవ, తమ్మిన శేఖర్, బెవర రవి, సుఖాసీ రమణ, రాయన చిన్న, పొట్నూరి శేషు పాల్గొన్నారు.

వాడవాడలా ఆంజనేయస్వామి జయంతి

విశాలాంధ్ర -పమిడిముక్కల: ప్రజలందరకి ఆంజనేయస్వామి రక్షణగా ఉండాలని దేశాన్ని కాపాడాలని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు.గురువారం హనుమత్ జయంతి సందర్భంగా గోపువానిపాలెం లోని శ్రీదాసాంజనేయస్వామి వారిని ఎమ్మెల్యే వర్ల దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు వేదాంతం రాంబాబు వేదాశీర్వచనం చేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని అన్నసంతర్పణ చేశారు.కాగా తాడంకి మంటాడ కపిలేశ్వరపురం వీరంకిలాకు హనుమంతపురం క్రాస్ రొడ్ చోరగుడి తదితర ప్రాంతాల్లో ఆంజనేయస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర అవనిగడ్డ: లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయ ఆవరణలో గల సువర్చల సమేత ఆంజనేయ స్వామి వారి ఆలయంలో హను మాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు గురు వారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు దంపతులు స్వామివారికి పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించగా ఆలయ పండితులు దీవి వాసుదేవ సీతారామ కృష్ణ నరసింహమూర్తి గట్టు కళ్యాణ సుందరంలు విశేష పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి పెద్ద సంఖ్యలో వడమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు అనంతరము సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు లక్ష సింధూరచ్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు అర్చక స్వాములు అనంత రామాచార్యులు, ప్రసాదు బాలకృష్ణమాచార్యులు, లక్ష్మీ దాసరధులు భక్తులకు మంత్రపుష్పం తీర్థ ప్రసాదాలు సమర్పించారు భక్తులకు కావలసిన ఏర్పాట్లును ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏర్పాట్లను పర్యవేక్షించారు

హనుమన్ స్వామి దివేనలు ప్రజలందరిపై ఉండాలి

విశాలాంధ్ర - గుడివాడ : రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తూ, ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి శ్రీ ఆంజనేయ స్వామి శక్తిని ప్రసాదించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం పట్టణంలో వైభవోపేతంగా జరుగుతున్న శ్రీ హనుమజ్జయంతి వేడుకల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. తోలుత పట్టణంలో బంటుమిల్లి రోడ్డులోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం, రైతు బజార్ వద్ద గల శ్రీ భక్తాంజనేయ స్వామి, పెద్దఎరుకపాడులోని శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానాల్లో జరుగుతున్న వేడుకల్లో పాలొని స్వామివారికి పూజలు చేశారు. రైతు బజార్ వద్ద జరుగుతున్న వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న లక్ష్మీ గణపతి హెూమ పూజలో పూర్ణకుంభం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ హనుమజ్జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాల జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, కూటమి పార్టీల నాయకులు చేకూరు జగన్‌మోహన్‌రావు, సాంబశివరావు, దారపురెడ్డి మణేశ్వరరావు, పందిళ్ళ మల్లి, దారపురెడ్డి శేషు, పెద్ది కిషోర్, పంచకర్ల మహేష్, సాయి, వేద పండితులు, ఆలయాల కమిటీల పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

జాతీయ రెజ్లింగ్ పోటీలకు
నిహారిక, కుమార్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 25 నుంచి 27 వరకు హర్యానా రాష్ట్రంలోని పల్వాల్ లో జరిగే అండర్ -17 జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు బి.నిహారిక, బి.కుమార్ లు ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఎన్ టి ఆర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఇంచార్జి కార్యదర్శి డి శ్రీనివాసరావు తెలిపారు.ఇటీవల చిత్తూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో త్రివేణి కళాశాల కు చెందిన నిహారిక 36-40 కేజీల విభాగం లోను,41-45 కేజీల విభాగం లోఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ కు చెందిన బి.కుమార్ లు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

ఫ్యామిలీ ప్లాన్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తోన్న వి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని ప్రముఖ టెలికాం ఆపరేటర్ అయిన వి, ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లలో కొత్త యాడ్-ఆన్ ఫీచర్‌ను తీసుకువచ్చింది. దీనిలో ప్రతి సభ్యునికి కేవలం రూ.299 అదనపు మొత్తంతో మొత్తం 8 మంది సెకండరీ సభ్యులను మీ ప్రస్తుత ఫ్యామిలీ ప్లాన్‌కు జోడించవచ్చు. కస్టమర్‌లు వి యాప్ ద్వారా వారి ప్రస్తుత వి ఫ్యామిలీ ప్లాన్‌కు కుటుంబ సభ్యులను జోడించడానికి అనుకూలమైన మార్గాన్ని అందిస్తుంది. దీని ద్వారా సభ్యులందరూ అత్యుత్తమ ప్రయోజనాలను ఆస్వాదించవచ్చు. వి యొక్క కొత్త యాడ్-ఆన్ ఫీచర్ తో, ఈ ప్లాన్‌లో భాగమైన ప్రతి సభ్యునికి 40 జిబి హై-స్పీడ్ నెలవారీ డేటా లభిస్తుంది. కనెక్షన్‌కు రూ.299తో, ఇది మార్కెట్లో అత్యంత సరసమైన ఎంపికలలో ఒకటిగా నిలువటంతో పాటుగా అద్భుతమైన విలువ, సౌలభ్యాన్ని అందిస్తుంది.

రేషన్ లబ్ధిదారులకు ఇబ్బందులు

రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి. బాజీ బాబా

విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్): వైఎస్ జగన్ హయాంలో దేశంలో ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా నిలిచిన రేషన్ పంపిణీని, కూటమి ప్రభుత్వం వాహనాలను నిలిపేస్తూ నిర్ణయించారని వైసీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి బాజీబాబా గురువారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. చంద్రబాబు ప్రజలకు మేలుచేసే ఈ పథకాన్ని దుర్వినియోగం అంటున్నారని, సన్న బియ్యం అటక ఎక్కించారన్నారు. ఏడాదిలోనే లక్షా డెబ్బై వేల కోట్లు అప్పుచేసిన కూటమి సర్కార్ సూపర్ సిక్స్ లేదు. సంక్షేమ పథకాలను అమలు చేయలేదని, 24గంటలు మద్యం బార్లు దుకాణాలు,ఇంటింటికీ మందు డెలివరీ మాత్రం జరుగుతోందన్నారు. కానీ రేషన్ డెలివరీ చేయకూడదని, .దుబారా ఖర్చుట తుఫాన్లు,వరదలు వచ్చినప్పుడు రేషన్ తోపాటు ఎన్నో నిత్యవసర వస్తువులు ఈవాహనాల ద్వారా పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఇక రేషన్ దుకాణాల ముందు వృద్ధులు మహిళలు పడిగాపులు పడే దుస్థితి దాపురిస్తోందన్నారు. గత జగనన్న ప్రభుత్వంలో నవరత్నాలు అమలుపరిచిన తీరును ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, రేషన్ దుకాణాల వాహనదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

హనుమజ్జయంతి సందర్భంగా పూజలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో హనుమజ్జయంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహిళలు హనుమాన్ ఛాలీసా పారాయణం, ప్రత్యేక పూజా కార్యక్రమాలతోపాటు పలు దేవాలయాల్లో అన్నసమారాధన చేపట్టారు. ప్రధానంగా కొండపర్వ, విస్సన్నపేట, కొర్లమండ, నరసాపురం గ్రామాల్లో ఈ పూజా కార్యక్రమాలు పెద్దఎత్తున సాగాయి.